# పతాకం న్యూస్

APTEL/25/A2082

PATHAKAM NEWS TELEGU DAILY | తెలుగు దినపత్రిక

సంపుటి : 01 | సంచిక : 93 | విశాఖపట్నం | 2-1-2026 శుక్రవారం | చీఫ్ ఎడిటర్ : శ్రీనివాస్ లెక్కల | పేజీలు: 8 | వెల: రూ.5/-

Volume : 01 | Issue : 93 | VISAKHAPATNAM | 2-1-2026 FRIDAY | CHIEF EDITOR: SRINIVAS LEKKALA | Pages:8 | Rate: Rs.5/-

Visakhapatnam, Srikakulam, Allurisitarama, Rajamahendravaram, Vijayawada, Tirupati, Anathapuram







### భూ యజమానులకు ప్రభుత్వం భారీ ఊరట

# ఆ భూములను 22ఏ జాబితా నుంచి తొలగింపు

### కొత్త సంవత్సరంలో మంత్రి అనగాని సత్యప్రసాద్ తొలి సంతకం

**అమరావతి, పతాకం న్యూస్:** నూతన సంవత్సరం బహుమతిగా భూ యజమానులకు రాష్ట్ర ప్రభుత్వం భారీ ఊరటనిచ్చింది. రాష్ట్రంలో 5 రకాల భూములను 22ఏ జాబితా నుంచి తొలగిస్తూ కొత్త సంవత్సరంలో రెవెన్యూ శాఖ మంత్రి అనగాని తొలి సంతకం చేశారు. మిగిలిన 5 రకాల భూములపై త్వరలో జీవోఎంలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. గురువారం నుంచి 5 కేటగిరీలకు చెందిన భూములను 22 ఏ నిషిద్ధ జాబితా నుంచి తొలగిస్తున్నామని మంత్రి తెలిపారు. స్వతంత్ర సమరయోధులు, సైనిక ఉద్యోగులకు భూములు, ప్రైవేటు పట్టా భూములు, రాజకీయ బాధితులకు చెందిన భూములను 22 ఏ జాబితా నుంచి తొలగిస్తున్నట్లు వెల్లడించారు. ప్రస్తుత, మాజీ సైనిక ఉద్యోగుల భూములకు సంబంధిత పత్రాలు ఉంటే నిషిద్ధ జాబితా నుంచి తొలగిస్తామని తెలిపారు. ప్రైవేట్ భూములు 22ఏలో ఉండేందుకు వీల్లేదని, ప్రయివేట్ పట్టా భూములకు ఎవరు దరఖాస్తు చేసుకున్నా అధికారులు సుమోటోగా తొలగించాలని ఆదేశించారు. రాజకీయ బాధితులకు కేటాయించిన భూములను కూడా 22ఏ నుంచి తొలగించనున్నట్లు మంత్రి తెలిపారు. మాజీ సైనికుల భూ కేటాయింపుల కోసం జిల్లా సైనిక సంక్షేమ అధికారి చేసిన సిఫార్సుల రిజిస్టర్ సరిపోతుందని, 10(1) రిజిస్టర్, అడంగల్స్, ఎస్ఎఫ్ఎ లాంటి పాత రెవెన్యూ రికార్డులు సహా ఎసైన్‌మెంట్ రిజిస్టర్లు, డీఆర్ దస్త్రాలు ఉన్నా 22 ఏ నుంచి తొలగించనున్నట్లు తెలిపారు. రికార్డ్ ఆఫ్ హోల్డింగ్స్, రిజిస్ట్రేషన్ పత్రాల్లో ఏదోకటి ఉన్నా 22 ఏ నుంచి తొలగిస్తామని తెలిపారు. 8 ఎ రిజిస్టర్లు, డీకేటీ పట్టాల్లో ఏదైనా ఒకటి ఉన్నా, దాదాపు 8 రకాల నిర్దేశిత ప్రతాల్లో ఏ ఒక్కటి ఉన్నా 22 ఏ నుంచి తొలగించాలని ఆదేశాలు జారీ చేసినట్లు మంత్రి తెలిపారు. "ప్రైవేటు పట్టా భూములకు ఎవరు దరఖాస్తు



చేసుకున్నా అధికారులు సుమోటోగా తొలగించాలి. ప్రస్తుత, మాజీ సైనిక ఉద్యోగుల భూముల పత్రాలుంటే నిషిద్ధ జాబితా నుంచి తొలగించాలి. స్వాతంత్ర్య సమర యోధుల భూములను కూడా 22ఏ నుంచి తొలగిం చాలి. అలానే రాజకీయ బాధితులకు కేటాయించిన భూములను కూడా 22ఏ నుంచి తొలగించాలి. భూ కేటాయింపుల కోసం జిల్లా సైనిక సంక్షేమాధికారి సిఫార్సుల రిజిస్టర్ సరిపోతుంది. ఇంక 10(1) రిజిస్టర్, అడంగల్స్, ఎస్ఎఫ్ఎ వంటి పాత రెవెన్యూ రికార్డు లున్నా సరిపోతుందన్నారు.



### కోటి ఆశలతో కొత్త ఏడాది

7లో



### పేట్రేగుతున్న సైబర్ నేరాలు

5లో

### సంస్కరణల పథంలో

# అభివృద్ధి రథం: పవన్



**అమరావతి, పతాకం న్యూస్:** గ్రామీణ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని కూటమి ప్రభుత్వం ముందుకెళ్తుందని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. ప్రజలకు అమోదయోగ్యమైన సంస్కరణలను తమ ప్రభుత్వం అమలు చేస్తోందని పేర్కొన్నారు. ఈ మేరకు డిప్యూటీ సీఎం కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది. ప్రజల సమస్యలకు పరిష్కారం చూపుతూ, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసే దిశగా కూటమి సర్కార్ పరిపాలన కొనసాగుతోందని స్పష్టం చేశారు. పల్లె పండగ 2.0 కార్యక్రమం ద్వారా గ్రామాల్లో రెట్టింపు అభివృద్ధి లక్ష్యాలను సాధించేందుకు చర్యలు చేపట్టామని వివరించారు. మౌలిక వసతుల అభివృద్ధి, పరిశుభ్రత, హరిత కార్యక్రమాలు, తదితర అంశాలతో గ్రామీణ ప్రాంతాల్లో సమగ్ర మార్పు తీసుకురావడమే తమ ప్రభుత్వ లక్ష్యమని వ్యాఖ్యానించారు. ఏపీలోని ఐదు జిల్లాల పరిధిలో 'అమరజీవి జలధారలు' కార్యక్రమం ద్వారా నీటి వనరుల సంరక్షణ, భూగర్భ జలాల పెంపు, సాగునీటి లభ్యత మెరుగుపరిచేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. దీని ద్వారా రైతులకు స్థిరమైన ప్రయోజనం చేకూరనుందని వెల్లడించారు.

## ప్రజలకు న్యూ ఇయర్ విషస్ చెప్పిన ముర్ము, మోడీ



**న్యూఢిల్లీ, పతాకం న్యూస్:** ప్రపంచమంతా కొత్త ఏడాదిలోకి అడుగుపెట్టిన వేళ, దేశ ప్రజలందరికీ రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని నరేంద్ర మోడీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అందరి జీవితాల్లో అద్భుతమైన ఏడాది కావాలని ఆకాంక్షించారు. ఈ మేరకు ఎక్స్? వేదికగా ముర్ము, మోదీ ట్వీట్లు పెట్టారు. వారితోపాటు పలువురు రాజకీయ ప్రముఖులు కూడా విషెస్ చెప్పారు. నూతన సంవత్సర శుభ సందర్భంగా, దేశవిదేశాలలో ఉన్న భారతీయ పౌరులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము. 2026 సంవత్సరం అందరి జీవితాల్లో శాంతి, ఆనందం, శ్రేయస్సును తీసుకురావాలని ఆకాంక్షించారు. మరింత బలమైన, సంపన్నమైన భారతదేశాన్ని నిర్మించడానికి కొత్త శక్తిని నింపాలని ఆకాంక్షిస్తున్నట్లు వెల్లడించారు. "భారత్‌తోపాటు అన్ని దేశాల్లో ఉన్న భారతీయులందరికీ నా హృదయపూర్వక శుభాకాంక్షలు, శుభాశీస్సులు తెలియజేస్తున్నానని ముర్ము తెలియజేశారు.

# 7 రోజుల పాటు 6 వరుసలు 26 కి.మీ. రోడ్డు నిర్మాణం

### నిర్విరామంగా నిర్మించి రికార్డు సృష్టించే యత్నం

**శ్రీ సత్యసాయి జిల్లా, పతాకం న్యూస్:** గ్రీన్ ఫీల్డ్ హైవేలో 7 రోజుల పాటు నిర్విరామంగా రాత్రి, పగలు తేడా లేకుండా పని చేశారు. ఏకంగా 26 కిలోమీటర్ల మేర 6 వరుసలలో తారురోడ్డు పూర్తి చేశారు. గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు సాధించేందుకు ప్రణాళిక సైతం సిద్ధమైంది. శ్రీసత్యసాయి జిల్లాలోని కోడూరు క్రాస్ నుంచి బాపట్ల జిల్లా ముప్పవరం వరకు హైవే నిర్మాణం చేపడుతున్నారు. బెంగళూరు, కడప, విజయవాడ మీదుగా 6 వరుసలతో యాకెస్స్ కంట్రోల్ గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మిస్తున్నారు. హైవేకు రికార్డు స్థాయిలో



తారు రోడ్డు పనులు చేసేందుకు రాజ్‌పథ్ ఇన్‌ఫ్రాకాన్ అనే కాంట్రాక్టర్ సంస్థ సన్నద్ధమైంది. శ్రీసత్యసాయి జిల్లా పరిధిలో ఓబుళదేవర చెరువు మండలంలోని సాతర్లపల్లి సమీపం నుంచి ములకవేముల క్రాస్ సమీపం వరకు 26 కిలోమీటర్ల మేర రోడ్డు నిర్మాణాన్ని ఈనెల 5న ఉదయం ఆరంభించనున్నారు. దీన్ని 11వ తేదీ నాటికి పూర్తి చేసి రికార్డు సృష్టించడమే కాంట్రాక్టర్ సంస్థ లక్ష్యంగా పెట్టుకుంది. ఇరువైపులా మూడేసి వరుసల చొప్పున మొత్తం 6 వరుసలతో ఈ హైవే నిర్మిస్తున్నారు. 29.5వ కి.మీ. నుంచి 55.5వ కి.మీ. వరకు (26 కి.మీ.) ఒకవైపు 3 వరుసలతో తారు రోడ్డు వేస్తారు. మళ్లీ రెండోవైపు కూడా అంతే దూరం 3 వరుసలతో నిర్మిస్తారు. మొత్తంగా మూడేసి వరుసలతో ఇరువైపులా కలిపి 52 కి.మీ. మేర రోడ్డు నిర్మిస్తారు. ఇప్పటికే అక్కడ డెన్స్ బిటమిన్ మెక్డమ్ (బీడీఎమ్) వరకు పనులను పూర్తి చేశారు. ఈనెల 5 నుంచి చివరి లేయర్ అయిన తారు రోడ్డు (బిటుమినస్ కాంక్రీట్) వేయనున్నారు. సెన్సర్ పేవర్ రోడ్డు వేస్తుంటే వెనుక రోలింగ్ చేసేందుకు 4 రోలర్లు సిద్ధం చేశారు. అవసరమైన బిటమిన్ సరఫరా కోసం 5 హాట్‌మిక్స్ ప్లాంట్లను అందుబాటులో ఉంచారు. ఈ ప్లాంట్ల నుంచి నిరంతరం బిటుమినస్‌ను తరలించేందుకు 100 టిప్పర్లను కూడా రెడీ చేశారు.

కాంట్రాక్టర్ సంస్థ ప్రతినిధులు, నేషనల్ హైవే అధికారులు, గిన్నిస్ వరల్డ్ రికార్డు ప్రతినిధుల సమక్షంలో ఈ పనులు ఆరంభించి కొనసాగించనున్నారు. 11వ తేదీ నాటికి నిర్మాణం పూర్తి అయ్యాక 12న హైవే వద్ద జరిగే కార్యక్రమంలో కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ పాల్గొంటారు. ఆయన చేతుల మీదగా గిన్నిస్ రికార్డు అందుకోనున్నట్లు రాజ్‌పథ్ ఇన్‌ఫ్రాకాన్ ప్రతినిధులు తెలిపారు. రాజ్‌పథ్ ఇన్‌ఫ్రాకాన్ సంస్థ 2021 మేలో మహారాష్ట్రలోని పుసెగావ్-మహాసుర్నేల మధ్య 24 గంటల్లో 39.69 కి.మీ. మేర ఒక వరుస రహదారిని నిర్మించి గిన్నిస్ బుక్ రికార్డు సాధించింది. తర్వాత మహారాష్ట్రలోనే అమరావతి-అకోలా మధ్య 42.2 కి.మీ. మేర 2 వరుసల హైవేలో తారు రోడ్డును రికార్డు స్థాయిలో నిర్మించింది.

తాజాగా కోడూరు-ముప్పవరం హైవేలో 26 కి.మీ. 6 వరుసలు కేవలం 7 రోజుల్లో నిర్మించాలని భావిస్తున్నారు. తమ రికార్డును తామే అధిగమించేందుకు ఆ సంస్థ ఇప్పటికే సిద్ధమైంది.




పతాకం న్యూస్
APTEL/25/A2082
PATHAKAM NEWS TELEGU DAILY
తెలుగు దినపత్రిక

## సంపాదకీయం

# వైజ్ఞానిక వైభవం!

విజ్ఞాన శాస్త్రపు ప్రయాణాన్ని, పరిణామాన్ని కూడా చరిత్రగా రాస్తే అది మానవ చరిత్రకు నకలుగా కనిపిస్తుంది. కాలం కలిసి రానప్పుడు అప్పటి దాకా జాజ్వల్యమానంగా వెలిగిన చోటి నుండి ఎక్కడ ఠికాణా దొరికితే అక్కడికి సైన్సు వలస పోయింది. అలా ప్రపంచంలో ఒక్కో యుగంలో ఒక్కో చోట అది కొలువు తీరింది. వెళ్లిన చోటల్లా వెలుగులు చిమ్ముతూ ఆ సమాజాల్ని విప్లవీకరించింది. మళ్లీ కష్టకాలం వస్తే మూటా ముల్లే సర్దుకుని మరో చోటు వెతుక్కుంది. విచిత్రమేమంటే అప్పుడప్పుడూ వెనకబడ్డా, మానవాళికి మల్లే మళ్లీ మళ్లీ దానికి మంచి రోజులే వచ్చాయి. కారణం సైన్సు చరిత్ర మానవ చరిత్ర ఒకటే గనుక! తొలి నాగరికతల్లో శాస్త్ర సాంకేతికాలు అప్పటి వ్యవసాయ సమాజ అవసరాల్ని గొప్పగా తీర్చాయి. ఈజిప్టు నుంచి హరప్పా దాకా, చైనా నుంచి మొసపొటేమియా దాకా బండ్లు, చక్రాలు, పడవలు, లోహాలు, ఖగోళం, పంచాంగం, గణితం, కొలతలు ఇలా ఎన్ని ఆవిష్కరణలు ఆ కాలంలో పురుడు పోసుకున్నాయో! ఈ క్రమంలో ఎన్ని ఇచ్చిపుచ్చుకోవడాలు జరిగాయో! చరిత్రలో అదే మనిషికయినా, సైన్సుకయినా మొదటి మహత్తర కాలం. కానీ కాలం విచిత్రమైంది. ప్రక ృతి కన్నెర్రతో, మోయలేని భారంగా మారిన నగరాలతో ఆ మహా నాగరికతలు మట్టిపాలయ్యాయి. 'పెట్టుబడిదారీ శైశవాడంబరంగా' మిగిలిపొయ్యాయి. దీంతో వాటన్నిటా సైన్సుకు తలుపులు మూసుకుపొయ్యాయి. తర్వాత తూర్పు దేశాల వైజ్ఞానిక యుగం మొదలైంది. చైనా భారతదేశాల్ని శాస్త్రవిజ్ఞానం గాఢాలింగనం చేసుకొంది. అప్పటికి ఇనుము మనిషి హస్తగతమైంది. విస్తార వ్యవసాయ క్షేత్రాల్ని అతనికం దించింది. దీంతో ఖగోళం, రసాయనం, వైద్యం, గణితం, గడియారం, తెరచాప, కాగితం, మందుగుండు, దిక్సూచి ఇలా ఎప్పుడూ ఎరగని ఆవిష్కరణలు ఈ దేశాల్ని ముం చెత్తాయి. సరికొత్త సామ్రాజ్యాలు, తాత్విక చింతనలు పుట్టు కొచ్చాయి. అదో వెలుతురు వెల్లువ. కానీ వాటన్నిటికీ మత ఛాందస పునరుత్థా నాలు, తిర్యగ్ధోరణులు శాపాలుగా మారాయి. సైన్సు చిన్నబోయింది. ఆ తర్వాత శాస్త్ర విజ్ఞానం తార్కిక విజ్ఞానాన్ని కూడా వెంటపెట్టుకొని గ్రీకును చేరింది. ఎథిన్స్ గొప్ప వైజ్ఞానిక కేంద్రమైంది. సైన్సు శాఖోపశాఖలుగా విస్తరించింది. రోమ్ వీధుల్లో ఇంజనీ రింగు తన విశ్వరూపాన్ని ప్రదర్శించింది. నౌకా నిర్మాణం, జీవశాస్త్రం, ఖగోళ జ్ఞానం, కొత్త పుంతలు దొక్కాయి. అక్కడా సప్తరుషులు వెలిశారు. కానీ అనుభవ జ్ఞానం లేని భావ వాదం సైన్సును అంతకంటే ముందుకు పోనీకుండా అడ్డుకొంది. దాంతో ఆ శకం ముగిసింది. ఈ దశలో విజ్ఞాన శాస్త్రం అరబ్బు దేశాలకు చేరుకుంది. తొలి ఇస్లాం సమతా వాదం, ఉదారత్వం, యాత్రాభిలాష, జ్ఞానదాహం అన్నిటికీ మించి ప్రపంచం నలుమూలల నుండి విజ్ఞానాన్ని సేకరించే, స్వీకరించే తత్వం సైన్సుకక్కడ గొప్ప ఆలంబనాలుగా మారాయి. ఎక్కడెక్కడి గ్రంథాలకు అనువాదాలు వచ్చాయి. దీంతో గణిత రసాయన వైద్య జీవశాస్త్ర సముద్రయాన జ్ఞాన రంగాల్లో అరబ్బులు ఎవ్వరికీ అందనంత ఎత్తుకు ఎదిగిపొయ్యారు. కానీ తర్వాత వారు ప్రజాస్వామ్య లక్షణాల్ని పోగొట్టుకున్నాక విజ్ఞాన శాస్త్రం దూరమైంది. ఆ తర్వాత చరిత్ర మనకు తెలిసిందే. అదే ఆధునిక సైన్సు యుగం. యూరపు వైజ్ఞానిక విప్లవం. పోగుబడ్డ సంపద, వలసల కోసం సముద్రాధిపత్యం, సాంస్క ృతిక పునరుజ్జీవనాలు కలిసి ప్రపంచం ఎప్పుడూ ఎరగని కొత్త సైన్సు శకాన్ని యూరపులో ఆవిష్కరించాయి. ఆవిరి యంత్రాలు, విద్యుత్తు, మోటార్లు, రైళ్ళు, విమానాలు, నౌకలు ప్రజా జీవనాన్ని ఆనవాళ్లు పట్టలేనంతగా మార్చేశాయి. పదార్థ విజ్ఞాన శాస్త్రానికి కొత్త రెక్కలొచ్చాయి. యంత్రాలొచ్చి వస్తువులు గుట్టలు పడి యూరపు ప్రపంచాధిపత్యానికి చేరుకుంది. కానీ అది ప్రపంచ యుద్ధాల్ని నెత్తికెత్తుకొని చతికిలపడ్డంతో ఆ హోదాను కాస్తా అమెరికా తన్నుకెళ్ళింది. ఇప్పుడు ఆధునిక శాస్త్ర విజ్ఞానమంతా అమెరికా గుప్పిట్లో వుంది. అణుశక్తి నుంచి అంతరిక్ష విజ్ఞానం దాకా దాన్ని ఢకొనేగల వారు లేరు. సమాచార సాంకేతికత నుండి కృత్రిమ మేధ దాకా దానికి తిరుగులేదు. ఆధునిక వైద్యం నుంచి రోబోట్స్ దాకా దానికి ఎదురులేదు. ప్రపంచ ప్రఖ్యాత విశ్వవిద్యాలయాల్లో సింహభాగం అమెరికాలోనే వున్నాయి. ఎక్కడెక్కడి సుప్రసిద్ధ శాస్త్రవేత్తలు వాటిలోనే వున్నారు. ప్రతి ఏటా నోబెల్ అవార్డు గ్రహీతల్లో సగానికి సగం అమెరికన్లే. అది పరిశోధనల మీద (2023) పెట్టే ఖర్చు 834 బిలియన్ల డాలర్లు! ఒక్క మాటలో చెప్పాలంటే అమెరికా ప్రపంచాధిపత్యమంతా దాని వైజ్ఞానిక శక్తి మీదనే ఆధారపడి వుంది. ఎప్పటికప్పుడు అత్యాధునిక ఆవిష్కరణలు చేస్తూ పరిశోధనా రంగాన్ని పరుగులు పెట్టించడంపైనే వుంది. ఈ పోటీలోకి మరెవ్వరూ దరిదాపులకు కూడా రాలేరని ఇప్పటిదాకా అందరం అనుకున్నాం!కానీ ఇటీవల చూస్తే వ్యవహారం ఉల్టా అయ్యేలా వుంది. దాని సంకుచిత తిరోగామి తత్వం, పెత్తందారీ విధానం, ఆర్థిక మాంద్యం, విదేశీ సంబంధాలు, పెట్టుబడులు, రాజకీయ ద ృక్పథం-ఇలా ప్రతిదీ శాస్త్ర సాంకేతిక రంగాల్లో అమెరికా అగ్ర స్థానానికి ఎసరు పెట్టేలా వున్నాయి. చరిత్రలో ఒకనాడు భారతదేశానికి ఏం జరిగిందో, అరబ్బు దేశాలకేం జరిగిందో ఇప్పుడు అమెరికాకూ అదే పునరావ ృతం అయ్యేలా వుంది.

## ముగ్గురు పిల్లల్ని చంపి ఆపై తండ్రి ఆత్మహత్య

**నంద్యాల, పతాకం న్యూస్:** నంద్యాల జిల్లాలో ముగ్గురు పిల్లలను చంపి తండ్రి ఆత్మహత్య చేసుకున్న ఘటన అందర్నీ కలిచివేసింది. ఉయ్యాలవాడ మండలం తుడుములదిన్నె గ్రామంలో ఈ దారుణం చోటుచేసుకుంది. కన్న తండ్రే ముగ్గురు పిల్లలకు విషం కలిపిన పాలిచ్చారు. ఆ తర్వాత తాను ఆత్మహత్య చేసుకున్నాడు. మ ృతులు వేములపాటి సురేంద్ర(35), కావ్యశ్రీ(7) మృతులు ధ్యానేశ్వరి(4), సూర్య గగన్(2). గతేడాది ఆగస్టు 16న సురేంద్ర భార్య మహేశ్వరి(32) అనారోగ్యంతో ఆత్మహత్య చేసుకున్నారు. అది మరవకముందే ఇప్పుడు కుటుంబ మంతా చనిపోయారు. దీంతో బంధువులు కన్నీటి పర్యంతమయ్యారు. సురేంద్ర భవన నిర్మాణ కార్మికుడిగా పని చేసేవారని సమాచారం. పిల్లల భారం మోయలేక దారుణానికి పాల్పడినట్లు స్థానికులు భావిస్తున్నారు. కానీ కన్నబిడ్డల్ని హతమార్చి తానూ తనువు చాలించాల్సినంత కష్టం ఏమొచ్చిందో ఇంకా తెలియలేదు. పోలీసుల దర్యాప్తు అనంతరం దీనికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియనున్నాయి.

## సంక్షేమ హాస్టళ్లలో బాలల మ ృతి ఆందోళనకరం..


## వైద్యారోగ్య శాఖకు హైకోర్టు ఆదేశాలు



**అమరావతి, పతాకం న్యూస్:** గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల పరిధిలోని వసతి గృహాల్లోని బాలబాలికలు అనారోగ్యానికి గురవటంపై దాఖలైన పిటీషన్‌పై హైకోర్టు విచారణ జరిపింది. 2016 నుంచి నేటి వరకు 45 మరణాలు సంభవించడం ఆందోళనకు గురిచేస్తోందని వ్యాఖ్యానించింది. నెలకు హెల్త్ క్యాంపులు ఎన్ని ఏర్పాటు చేస్తున్నారు, వైద్యపరీక్షలు ఎన్ని సార్లు చేస్తున్నారో పూర్తి వివరాలు అందించాలని న్యాయస్థానం వైద్యారోగ్య శాఖను ఆదేశించింది. గిరిజన సంక్షేమ హాస్టల్స్‌లో తరచూ అనారోగ్యానికి గురవుతున్నారని, నిరంతర పర్యవేక్షణ కోసం ఏఎన్ఎం ,హెల్త్ వాలంటీర్లను నియమించేలా ప్రభుత్వాన్ని ఆదేశించాలని కోరుతూ ఉత్తరాంధ్ర కమిటీ ఆఫ్ గిరిజన సంక్షేమ సంఘం ప్రతినిధి పి.రంజిత్‌కుమార్ హైకోర్టులో పిల్ వేశారు. గిరిజన సంక్షేమ, ఆశ్రమ పాఠశాలల వసతి గ ృహాల్లో ఉంటున్న బాలబాలికల అనారోగ్య కారణాలతో కన్నుమూయడంపై హైకోర్టు విస్మయం వ్యక్తం చేసింది. ఇలాంటి విషయాలను తేలిగ్గా తీసుకోవడానికి వీల్లేదని ఘాటుగా వ్యాఖ్యానించింది. 2016 నుంచి నేటి వరకు 45 మరణాలు సంభవించడం ఆందోళనకు గురిచేస్తోందని వ్యాఖ్యానించింది. జ్వరం, కడుపునొప్పి, బ్లడ్ ఇన్‌ఫెక్షన్, కాలేయ సంబంధిత వ్యాధులతో పిల్లలు మ ృతి చెందారంటే వైద్యం అదించడంలో అధికారులు దారుణంగా విఫలమైనట్లేనని వ్యాఖ్యానించింది. వసతి గృహాల్లో ఉంటున్న బాలబాలికలను సంరక్షించాల్సిన బాధ్యత అధికారులదేనని స్పష్టం చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని సంక్షేమ హాస్టళ్లలో బాలబాలికల మరణాలు, అందుకు కారణాలు, తదితర వివరాలతో నివేదిక ఇవ్వాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. మృతులు కుటుంబాలకు పరిహారం చెల్లింపులో అనుసరిస్తున్న విధానమేమిటి, ఇప్పటి వరకు ఎందరికి పరిహారం చెల్లించారు వివరాలతో నివేది ఇవ్వాలని స్పష్టం చేసింది. నెలకు ఎన్నిసార్లు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారో వివరాలతో పాటు హెల్త్ క్యాంపుల ఏర్పాటుకు సంబంధించిన కార్యాచరణను కోర్టు ముందుంచాలని వైద్య ఆరోగ్యశాఖ ముఖ్యకార్యదర్శి, కమిషనర్‌ను ఆదేశించింది. విచారణను జనవరి 21కి వాయిదా వేసింది. ఈ మేరకు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకుర్, జస్టిస్ చల్లా గుణరంజన్‌తో కూడిన ధర్మాసనం ఉత్తర్వులిచ్చింది. గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల పరిధిలోని వసతి గ ృహాల్లోని బాలబాలికలు తరచూ అనారోగ్యానికి గురవుతున్నారని, నిరంతర పర్యవేక్షణ కోసం ఏఎన్ఎం(ఆగ్జలరీ నర్స్ మిడ్‌వైవ్స్), హెల్త్ వాలంటీర్లను నియమించేలా ప్రభుత్వాన్ని ఆదేశించాలని కోరుతూ ఉత్తరాంధ్ర కమిటీ ఆఫ్ గిరిజన సంక్షేమ సంఘం ప్రతినిధి పి.రంజిత్‌కుమార్ హైకోర్టులో పిల్ వేశారు. మ ృతుల కుటుంబాలకు రూ.20లక్షల పరిహారం చెల్లించేలా ఆదేశించాలని కోరారు. పిటిషనర్ తరపు న్యాయవాది శ్రీకాంత్ వాదనలు వినిపించారు. 2016 నుంచి ఇప్పటి వరకు గిరిజన సంక్షేమ వసతి గ ృహాల్లో 45 మరణాలు చోటు చేసుకున్నాయన్నారు. అనారోగ్యానికి గురైన పిల్లలకు సహకారం అందించేందుకు ప్రతి వసతి గ ృహంలో ఏఎన్ఎం, హెల్త్ వాలంటీర్‌ను నియమించేలా ఆదేశించాలని కోరారు. ప్రభుత్వం తరపున ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది(ఎస్‌జీపీ) ఎస్.ప్రణతి వాదనలు వినిపించారు. 2025లో రెండు మరణాలు సంభవించాయన్నారు. 2016 నుంచి ఇప్పటి వరకు 45 మంది పిల్లలు మ ృతి చెందినట్లు పిటిషనర్ చెబుతున్నారని అందుకు కారాణాలేమిటనే విషయాన్ని పరిశీలించాల్సి ఉందన్నారు. సమీప గ్రామాల్లోని ఏఎన్ఎంలు 15 రోజులకోసారి హాస్టళ్లకెళ్లి విద్యార్థుల ఆరోగ్య స్థితిగతులను పర్యవేక్షిస్తుంటారన్నారు.

## వైకాపా ముఖ్య నేతలకు న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలిపిన ఉత్తరాంధ్ర బీసీ నాయకులు







**పరవాడ, పతాకం న్యూస్:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలకు ఉత్తరాంధ్ర బీసీ సంక్షేమ సంఘం నాయకులు గురువారం నాడు న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ మేరకు ఉత్తరాంధ్ర బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు కూండ్రపు కృ ష్ణంనాయుడు ఆధ్వర్యంలో గురు వారం మాజీ మంత్రి, వైకాపా అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు గుడివాడ అమర్నాథ్ ను, పెందుర్తి మాజీ ఎమ్మెల్యే అన్నం రెడ్డి అదీప్ రాజ్ ను, వైకాపా రాష్ట్ర కార్యదర్శి, మాడుగుల పాయకరావుపేట పరిశీలకులు పైలా శ్రీనివాసరావు ఆయన సతీమణి పరవాడ మండల ఎంపీపీ పైల వెంకట పద్మలక్ష్మి లను వారి కార్యాలయాల్లో ఉత్తరాంధ్ర బీసీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకేలు అందజేసి, ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. వైకాపా ముఖ్యఅతలకు న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలిపిన వారిలో కృష్ణంనాయుడుతో పాటు ఉత్తరాంధ్ర బీసీ మహిళ నాయకురాలు ఉమామహేశ్వరి ఉన్నారు.

## అభివృద్ధి పరంగా గుర్తుండిపోయే సంవత్సరం 2025: ఎమ్మెల్యే పంచకర్ల






**పరవాడ, పతాకం న్యూస్:** పెందుర్తి నియోజకవర్గం, సుజాతనగర్ జనసేన పార్టీ క్యాంపు కార్యాలయంలో గురువారం నాడు నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా అభిమానులు కార్యకర్తలు నడుమ కేకును కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. పెందుర్తి నియోజకవర్గం ప్రజలు, ప్రభుత్వ అధికారులు, పోలీస్ శాఖ వారు,కార్పొరేటర్లు, జడ్పిటిసిలు, ఎంపీపీలు, సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు అధ్యక్షులు,అభిమానులు, శ్రేయోభిలాషులు, పార్టీ సీనియర్ నాయకులు జనసేన పార్టీ ఉమ్మడి ఎన్ డి ఏ మహాకూటమి నాయకులు వీర మహిళలు, కార్యకర్తలు భారీ ఎత్తున తరలివచ్చి జనసేన పార్టీ ఉమ్మడి విశాఖపట్నం రూరల్ జిల్లా అధ్యక్షులు పెందుర్తి నియోజకవర్గం శాసనసభ సభ్యులు పంచకర్ల రమేష్ బాబుని కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే పంచకర్ల మాట్లాడుతూ పెందుర్తి నియోజకవర్గం ఉమ్మడి విశాఖ జిల్లా ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందరరేగా పాత్రికేయ మిత్రులతో మాట్లాడుతూ 2025 సంవత్సర పాలనాపరంగా అభివ ృద్ధి పరంగా గుర్తుండిపోయే ఏడాది ఉంటుందని అన్నారు. నిరంతరం ప్రజల మంచి కోసం ఆలోచించే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ నిత్యం ప్రజల్లో ఉండే ప్రజా సంక్షేమానికి అనేక కార్యక్రమాలు విజయవంతంగా అమలు చేస్తున్నారని, సేవా కార్యక్రమాలు ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నీ అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా క ృషి చేస్తున్నామని తెలియజేశారు.

## గాజువాక టీడీపీ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు



**గాజువాక, పతాకం న్యూస్:** గాజువాక టిడిపి కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు.కూటమి నాయకులు, ప్రజా ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొని టిడిపి అధ్యక్షులు, గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ లు ఇచ్చిన హామీలన్నీ 80 శాతం పూర్తి చేసామని తెలిపారు. ఇప్పటికే స్టీల్ ప్లాంట్ కార్మికులకు నిర్వాసితులకు అండగా నిలబడ్డామని అన్నారు. 2026 లో మరిన్ని సంక్షేమ అభివ ృద్ధి పథకాలతో ప్రజలకు అండగా ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమం లో గాజువాక నియోజక వర్గ సమన్వయ కర్త ప్రసాదుల శ్రీనువాసరావు, డిప్యూటీ మేయర్ దల్లి గోవింద్, బీజేపీ గాజువాక ఇంచార్జ్ కె ఎన్ ఆర్, కార్పొరేటర్లు గంధం శ్రీను, పల్లా శ్రీను, బొండా జగన్, రౌతు శ్రీను, కేబుల్ మూర్తి, రాజాన రామారావు, మొల్లి ముత్యాలు, కాకి గోవింద రెడ్డి, పులి రమణా రెడ్డి స్టీల్ టి ఎన్ టి యు సి ప్రధాన కార్యదర్శి నమ్మి సింహాద్రి, నక్క సింహాచలం, సింగూరు అనంత్ వివిద వార్డు అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు అనుబంధ సంఘం నాయకులు మరియు కూటమి పార్టీ నాయకులు వివిధ శాఖల ఉన్నత అధికారులు, పోలీస్, జీవీఎంసీ, రెవన్యూ అధికారులు పాల్గొని కొత్త సంవత్సర శుభకాంక్షలు తెలిపారు.

## బీజేపీ ఏపీ చీఫ్ పీవీయన్ మాధవ్ గృహంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



**విశాఖపట్నం, పతాకం న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు పీవీయన్ మాధవ్‌ను బీజేపీ రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ వెన్నా శ్రీరామమూర్తి గురువారం ఆయన స్వగ ృహంలో మర్యాదపూర్వకంగా కలసి ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వెన్నా శ్రీరామమూర్తి మాట్లాడుతూ, పార్టీ అధ్యక్ష బాధ్యతలు స్వీకరించి ఆరు మాసాలు పూర్తయిన సందరరేగా పీవీయన్ మాధవ్ పార్టీకి నూతన ఉత్తేజాన్ని నింపిన తీరును ప్రశంసించారు. సారధ్యం యాత్ర, అటల్-మోదీ సుపరిపాలన బస్సు యాత్రతో పాటు స్ఫూర్తి, స్పర్శ, సంజీవినీ వంటి కార్యక్రమాల ద్వారా పార్టీ కార్యకర్తల్లో మంచి ఉత్సాహం పెరిగిందన్నారు. రానున్న కాలంలో మరిన్ని కార్యక్రమాల ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు మరియు రాష్ట్ర అభివ ృద్ధిని ప్రజల్లో విస్త ృతంగా ప్రచారం చేయనున్నట్లు తెలిపారు. ఈ సందరరేగా ప్రజలకు అందుబాటులో ఉండాలని పార్టీ నాయకులు, కార్యకర్తలకు పీవీయన్ మాధవ్ పిలుపునిచ్చారు. అలాగే విశాఖ ఉక్కు కర్మాగారం పరిరక్షణకు క ృషి చేయాలని మాధవ్ కు విజ్ఞప్తి చేశారు.ఇటు కార్మికులు,అటు అధికారులు కూడా వివిధ సమస్యలతో సతమతమవుతున్నారని ఆయా సమస్యల పరిష్కారానికి క ృషిచేయాలని కోరారు.ముఖ్యంగా ఉక్కు విషయంలో వస్తున్న అపోహలను తొలగించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో దీనకొండ క ృష్ణంరాజు, విజ్జపురెడ్డి పట్టాభిరామయ్య,జీలకర్ర రమణ తదితరులు పాల్గొన్నారు.

# 4న విశాఖలో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయండి: కోటేశ్వరరావు




**పరవాడ, పతాకం న్యూస్:** సిఐటియు అఖిల భారత మహాసభలు జయప్రదం చేయాలని జనవరి 4న విశాఖపట్నంలో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి జి కోటేశ్వరరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గనిశెట్టి సత్యనారాయణ పిలుపునిచ్చారు. పరవాడ ఫార్మాసిటీలో జనవరి 4న చలో విశాఖ బహిరంగ సభనుజయప్రదం చేయాలని గురువారంర్యాలీ నిర్వహించారు. ఈ సందరరేగా జి కోటేశ్వరరావు, గనిశెట్టి మాట్లాడుతూ సిఐటియు 18వ అఖిలభారత మహాసభలను జయప్రదం చేయాలని, డిసెంబర్ 31 నుండి జనవరి 4 వరకు సిఐటియు అఖిలభారత మహాసభలు విశాఖపట్నం వేదిక కానున్నాయని సిఐటియు ఆవిరేవించి 55 సంవత్సరాల కాలంలో మొదటిసారి ఆంధ్రప్రదేశ్లో విశాఖపట్నం మహాసభలకు వేదిక కానున్నదని. ఈ మహాసభలకు 2000 మంది ప్రతినిధులు అన్ని రాష్ట్రాల నుండి, కేంద్రపాలిత ప్రాంతాల నుండి హాజరవుతారని. ఈ మహాసభల్లో కేంద్ర బీజేపీ ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ ప్రైవేటీకరణ విధానాలకు వ్యతిరేకంగా చర్చించి భవిష్యత్తు పోరాటాలకు సిద్ధం అవుతారని. కేంద్ర బిజెపి ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ కార్మిక వర్గానికి తీవ్ర నష్టం కలిగిస్తున్నాయని, బయటికి మేడిపండులా ఉన్న ఈ చట్టం లోపల కార్పొరేట్ కంపెనీలకి అనుకూలమైన విధానాల్ని అమలు చేస్తున్నారని. ఇప్పటివరకు ఉన్న హక్కుల్ని కాలరాస్తున్నారని. ఈనేపథ్యంలో జరుగు మహాసభల్లో ముగింపుగా జనవరి 4న భారీ బహిరంగ సభలో సిఐటియు జాతీయ అధ్యక్షులు కే అమలత, ప్రధాన కార్యదర్శి తపన్సేన్ మాట్లాడతారు , ఈ మహాసభలు జయప్రదానికి కార్మికులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

# మన్యంలో వణికిస్తున్న చలి



**పాడేరు, పతాకం న్యూస్:** మన్యంలో చలి గజగజ వణికిస్తోంది. వాతావరణంలో మార్పులతో పాటు ఉత్తరాది నుంచి వీస్తున్న శీతల గాలుల ప్రభావంతో చలి చంపేస్తున్నది. ఉదయం వేళల్లో పొగమంచు దట్టంగానే కురుస్తున్నది. బుధవారం జిల్లా కేంద్రం పాడేరులో తెల్లవారుజాము నుంచి ఉదయం పదిన్నర గంటల వరకు పొగమంచు దట్టంగా కురిసింది. దీంతో ఎదురుగా ఉన్న వ్యక్తులు సైతం కనిపించని పరిస్థితి నెలకొంది. వాహనాలు లైట్లు వేసుకుని రాకపోకలు సాగించాల్సి వచ్చింది.
మన్యంలో కనిష్ఠ ఉష్ణోగ్రతలు కొనసాగుతున్నాయి. ముంచంగిపుట్టులో 8.4 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రత నమోదుకాగా, జి.మాడుగులలో 8.6, పెదబయలులో 10.0, అరకులోయలో 10.8, డుంబ్రిగుడలో 12.1, చింతపల్లిలో 12.2, హుకుంపేటలో 12.8, పాడేరులో 12.9, కొయ్యూరులో 15.1 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

# 10వ తేదీలోపు గూగుల్ సంస్థకు భూములు అప్పగింత: కలెక్టర్ హరేంధిరప్రసాద్



**విశాఖపట్నం, పతాకం న్యూస్:** డేటా సెంటర్ ఏర్పాటు కోసం గూగుల్ సంస్థకు ఈ నెల పదో తేదీకల్లా ఆనందపురం మండలం తర్లువాడలో భూమి అప్పగిస్తామని కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిరప్రసాద్ వెల్లడించారు. తర్లువాడలో మొత్తం 308 ఎకరాలు గూగుల్కు కేటాయించామని, డీ పట్టా రైతుల్లో సగం మంది భూములు అప్పగించారని, మిగిలినవారు కూడా సంసిద్ధత వ్యక్తంచేశారని పేర్కొన్నారు. 2026లో కొత్త కంపెనీల ఏర్పాటు, అభివృద్ధి పనులు, కాలుష్య నివారణకు తీసుకోనున్న చర్యలను తనను కలిసిన విలేకరులకు ఆయన వివరించారు. డేటా సెంటర్ పనులు మార్చి నెల నుంచి పూర్తిస్థాయిలో ప్రారంభమవుతాయని తెలిపారు. అడవివరంలో గూగుల్కు సింహాచలం దేవస్థానం భూముల కేటాయింపు ఫైలు ప్రభుత్వం వద్ద ఉందన్నారు. పెట్టుబడుల సదస్సులో జిల్లాకు సంబంధించి జరిగిన 98 ఒప్పందాల అమలుపై ఫోకస్ పెడతామన్నారు. ఈ ఒప్పందాల అమలుతో రూ.99 వేల కోట్ల పెట్టుబడులు రానున్నాయన్నారు. విశాఖ ఎకనమిక్ రీజియన్ పరిధిలో ఉన్న విశాఖ జిల్లాలో 17 నుంచి 20 ప్రాజెక్టులకు ప్రణాళిక రూపొందించామని, అందుకు అవసరమైన అనుమతులు, మౌలిక వసతుల కల్పన వంటి అంశాలకు ప్రాధాన్యం ఇస్తామన్నారు. పెట్టుబడుల ఒప్పందాలు అమలు, విశాఖ ఎకనమిక్ రీజియన్లో వచ్చే ప్రాజెక్టుల ద్వారా తొలుత 20 వేల పైచిలుకు ఉద్యోగాలు వస్తాయని అంచనావేశారు. జనవరి నెల మూడో వారంలో టీసీఎస్ ప్రారంభం అవుతుందని, దీనికి సంబంధించి ఇప్పటికే పనులు పూర్తయ్యాయన్నారు. నగరంలో కాలుష్య నియంత్రణకు 2026లో తగ్గించేలా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కాలుష్య నియంత్రణ మండలి నిబంధనలు ఉల్లంఘించిన పలు పరిశ్రమలకు సుమారు నాలుగు కోట్ల రూపాయల వరకు పర్యావరణ పరిహారం విధించామన్నారు. ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలుపై నిరంతరం పర్యవేక్షణ చేస్తామన్నారు. 2026 జిల్లా అభివృద్ధిని మలుపుతిప్పే సంవత్సరంగా రూపొందబోతుందన్నారు. నూతన సంవత్సరం సందరరేగా జిల్లా ప్రజలకు కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఏడాది ప్రతి ఒక్కరికీ శుభం కలగాలని ఆకాంక్షించారు.

# జేసీ అశోక్‌కు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేసిన కుమార్ రాజు



**విశాఖపట్నం, పతాకం న్యూస్:** ఉమ్మడి విశాఖ జిల్లా గ్రంథాలయ సంస్థ పర్సన్ ఇన్ ఛార్జ్, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ ను వారి చాంబర్ లో గురువారం గ్రంథాలయ సంస్థ కార్యదర్శి బుర్రి కుమార్ రాజు మరియు సిబ్బంది కలిసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. గ్రంథాలయాల అభివృద్ధికి సహకరించ వలసినదిగా కోరారు.

# ఎన్డీఏ కూటమి నేతలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

**రావికమతం, పతాకం న్యూస్:** 2026 ఆంగ్ల నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని మండలంలోని ప్రముఖ నేతలు, కార్యకర్తలు పరస్పరం శుభా కాంక్షలు తెలిపిన సందర్భంలో, మేడివాడ కోఆపరేటివ్ చైర్మన్ గటాల చిన్న మరియు రావికా వమతం మండల బీజేపీ ప్రధాన కార్యదర్శి గంట్ల సత్యనారాయణ గురువారం ఎన్డీఏ కూటమి నాయకులను కలిశారు. ఈ సందర్భంగా వారు చోడవరం నియోజకవర్గ ఎమ్మెల్యే కె. ఎస్. ఎన్.ఎస్.రాజు, అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు తాతయ్య బాబు, బీజేపీ చోడవరం ఇన్చార్జ్ రమణమూర్తి తదితర నాయకులను ప్రత్యక్షంగా కలిసి కొత్త సంవత్సర శుభాకాంక్షలు అందజేశారు. కొత్త సంవత్సరంలో ప్రజల అభ్యున్నతి, అభివృద్ధి లక్ష్యాల సాధనకు అన్ని కూటమి పార్టీలు కలిసి కృషి చేయాలని వారు ఆకాంక్షించారు. నేతల మధ్య స్నేహపూర్వక వాతావరణంలో జరిగిన ఈ సమావేశంలో భవిష్యత్తులో ప్రజా సమస్యల పరిష్కారం కోసం పరస్పర సహకారంతో పనిచేయాలనే అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి.

## పర్యావరణ పరిరక్షణకే

# గుడ్డ సంచులు పంపిణీ



**చోడవరం, పతాకం న్యూస్ :** పర్యావరణ పరిరక్షణ కార్యక్రమంలో భాగంగానే నూతన సంవత్సరం సందర్భంగా గుడ్డ సంచులు పంపిణీ చేయడం జరిగిందని చోడవరం కేంద్రంగా గత మూడేళ్లుగా వివిధ సేవలందిస్తున్న సద్భావం టీం పేర్కొంది. గురువారం చోడవరం స్వయంభు విఘ్నేశ్వర స్వామి వారి ఆలయ ప్రాంగణంలో గల సద్భావ ఫ్రిజ్ వద్ద వారు క్యాలెండర్ తో కూడిన వెయ్యి గుడ్డ సంచులను ప్రజలకు అందజేశారు. ఈ సందరరేగా పర్యావరణం పరిరక్షణ కోసం వివరించారు. ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని చెప్పారు. సదాపే టీం నిర్వహిస్తున్న సేవా కార్యక్రమంలో భాగంగా 33వ కార్యక్రమంగా గుడ్డ సంచుల పంపిణీ చేపట్టామని ఫౌండేషన్ వ్యవస్థాపకుడు కొప్పాక రాజేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గాడి కాసులమ్మ, సబ్ రిజిస్టర్ గీతాలక్ష్మి, స్వయంభు విఘ్నేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ పి సాంబ, కన్యకా పరమేశ్వరి ఆలయ కమిటీ చైర్మన్ కలగర్ల శేషగిరిరావు, స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ అప్పలరాజు,సదాపే టీం సభ్యులు కుమారి రజిని, విజయ, ఉపాధ్యాయల శ్రీనివాసరావు, పసుమర్తి శ్రీనివాస్, పుట్ట శ్రీనివాస్, ఎస్ ఎల్ పి డి మూర్తి, పిఎస్ఎన్ మూర్తి , డాక్టర్ శకుంతులు రావు రేపాక రమేష్ చంద్ర శేఖర నార్ల లక్ష్మణ్ ఉప్పల శ్రీరామ్ వియ్యపు అప్పారావు దేవర అప్పలరాజు పసుమర్తి రాము కరణం నరసింహమూర్తి సంకీర్తి , జ్యోతిర్మయి లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ సీఎం రమేష్‌కు వెన్నా శ్రీరామమూర్తి నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు



**విశాఖపట్నం, పతాకం న్యూస్ :** అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు, రైల్వే శాఖ స్టాండింగ్ కమిటీ చైర్మన్ మరియు భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు అయిన సీఎం రమేష్‌ను బీజేపీ రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ వెన్నా శ్రీరామమూర్తి గురువారం విశాఖపట్నం విమానాశ్రయంలో మర్యాదపూర్వకంగా కలసి నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందరరేగా వెన్నా శ్రీరామమూర్తి మాట్లాడుతూ, ఎంపీ సీఎం రమేష్ అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గంలో చేపడుతున్న అనేక అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు ప్రత్యక్షంగా ఉపయోగపడుతున్నాయని అన్నారు. ముఖ్యంగా మౌలిక వసతుల అభివృద్ధి, రైల్వే సంబంధిత పనులు, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో సీఎం రమేష్ కీలక పాత్ర పోషిస్తున్నారని ప్రశంసించారు. రైల్వే శాఖ స్టాండింగ్ కమిటీ చైర్మన్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తూ రాష్ట్రానికి మరిన్ని అభివృద్ధి అవకాశాలు తీసుకురావడానికి చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. రానున్న కాలంలో కూడా ఆయన నాయకత్వంలో అనకాపల్లి పార్లమెంట్ మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.

# శ్రీశ్రీశ్రీ వైకుంఠ వేంకటేశ్వర స్వామికి ప్రత్యేక అలంకరణ



**గాజువాక, పతాకం న్యూస్:** జీవీఎంసీ 65 వార్డు బానోజీ తోట గరుడాద్రి కొండపై వెలసిన వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ధనుర్మాసంలో భాగముగా గురువారం నూతన ఆంగ్ల సంవత్సరం పురస్కరించుకొని భక్తులకు యావన్మంది ప్రజానీకానికి ఆలయ కమిటీ ద్వారా శుభాకాంక్షలు తెలుపుతూ ఆలయ ధర్మకర్త మంత్రి మంజుల, ఆలయ చైర్మన్ దొడ్డి రమణ నేతృత్వంలో స్వామివారికి ప్రత్యేక అలంకరణ విశేష పూజలు అర్చనలు జరిపించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు వితరణ జరిగినది. ఈ కార్యక్రమంలో ఆలయ సేవకులు పాల్గొన్నారు.

# రోలుగుంట పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యాంటీ డ్రగ్ అవగాహన కార్యక్రమం



**రోలుగుంట, పతాకం న్యూస్:** అనకాపల్లి జిల్లా మండల కేంద్రమైన రోలుగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానంగా యాంటీ డ్రగ్ అవేర్నెస్ యాక్షన్ ప్లాన్లో భాగంగా అభ్యుదయం కార్యక్రమం కింద పోలీస్ డిపార్ట్మెంట్ వారి ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,రోలుగుంటలో పదో తరగతి విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది.గంజాయి మరియు ఇతర మాదకద్రవ్యాల ప్రభావం సమాజంపై దుష్పరిణామాలు, నివారణ చర్యలు మరియు యువత పాత్ర అనే అంశంపై ఈ వ్యాసరచన పోటీలు నిర్వహించగా విద్యార్థులు ఆసక్తిగా పాల్గొన్నారు. ఈ పోటీలలో ప్రతిభ చూపిన విద్యార్థుల్లో ఇంగ్లీష్ మీడియంలో కార్తీక్ ఫస్ట్ ప్రైజ్,మోను సెకండ్ ప్రైజ్ సాధించగా,తెలుగు మీడియంలో ఎం.శ్రీవాణి ఫస్ట్ ప్రైజ్ సాధించారు.ఈ సందరరేగా ఏర్పాటు చేసిన బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన ఎస్ఐ రామకృష్ణారావు మాట్లాడుతూ, మాదకద్రవ్యాల వాడకం వల్ల కలిగే ఆరోగ్య, సామాజిక, విద్యాపరమైన నష్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి సమాజానికి ఆదర్శంగా నిలవాలని సూచించారు.ఈ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు టీవీ శేషగిరిరావు మరియు ఆంగ్లో ఉపాధ్యాయిని పి.వి.ఎం.నాగజ్యోతి ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించబడింది. ఇటువంటి అవగాహన కార్యక్రమాలు విద్యార్థుల్లో మంచి మార్పుకు దోహదపడతాయని నిర్వాహకులు తెలిపారు.

# మూలపేట పంచాయతీలో ఎంపీడీఓ ప్రసాద్ పర్యటన




**కొయ్యూరు, పతాకం న్యూస్:** అల్లూరి జిల్లా,కొయ్యూరు మండలం మూలపేట పంచాయతీ పరిధిలోని మర్రిపాలెం గ్రామంలో నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి జడివి ప్రసాద్ పాల్గొన్నారు.ఈ సందరరేగా ఆయన పింఛన్ లబ్ధిదారులతో మాట్లాడి,ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ఐవీఆర్ఎస్ కాల్స్‌లో పాజిటివ్ ఫీడ్‌బ్యాక్ ఇచ్చేలా ప్రజలకు అవగాహన కల్పించారు.అనంతరం మూలపేట గ్రామంలో కొనసాగుతున్న ఉపాధి హామీ పథకం పనుల వర్క్‌ప్లేస్‌ను సందర్శించి, అక్కడ పనిచేస్తున్న శ్రామికులతో మాట్లాడారు. మస్టర్ హాజరు వివరాలను పరిశీలించి,పనులు సక్రమంగా నాణ్యతతో కొనసాగాలని అధికారులకు సూచించారు.తదుపరి గ్రామంలో ఏర్పాటు చేసిన ఎస్‌డబ్ల్యూపీసీ షెడ్ (చెత్త నుంచి సంపద కేంద్రం)ను సందర్శించి చెత్త నిర్వహణ,వేరు వేరు వ్యర్థాల సేకరణ విధానాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.

# ప్రజా ప్రతినిధులకి శుభాకాంక్షలు తెలియజేసిన విశ్వబ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు

**పరవాడ, పతాకం న్యూస్:** మేజర్ పంచాయతీ పరవాడ గ్రామ శ్రీశ్రీశ్రీ విశ్వబ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు గురువారం నాడు పరవాడ పరిధిలో ఉన్న ప్రజా ప్రతినిధులకు నూతన ఆంగ్ల సంవత్సరాది శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజా ప్రతినిధులైన పరవాడ గ్రామ సర్పంచ్ సిరపురపు అప్పలనాయుడుకు, వైసిపి రాష్ట్ర కార్యదర్శి, మాడుగుల పాయకరావుపేట నియోజకవర్గాల పరిశీలకులు పైల శ్రీనివాసరావుకు, పరవాడ మాజీ సర్పంచ్ చుక్క రామునాయుడులకు సాలువా కప్పి, శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ప్రతిమలను అందజేసి నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు రెడ్డి శ్రీనివాసరావు, విశ్వబ్రాహ్మణ సంఘ సభ్యులు ద్వారపూడి శివ, వెదురుపర్తి శ్రీను, సామోజు నాగేశ్వరరావు, ద్వారపూడి శ్రీనివాసరావు (పరవాడ), ద్వారపూడి శ్రీను (జంక్షన్), వెదురుపర్తి కుమార్, వెదురుపర్తి వెంకట సురేష్ కుమార్, నక్క బ్రహ్మాజీ, నక్క శ్రీను, ద్వారపూడి రవి తదితరులు పాల్గొన్నారు.

## పెరిగిన తిరుమల శ్రీవారి లడ్డూల అమ్మకం



**తిరుపతి, పతాకం న్యూస్:** తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం విక్రయాల్లో 2025వ సంవత్సరం సరికొత్త రికార్డును నెలకొల్పింది. 2025లో తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) మొత్తం 13.52 కోట్ల లడ్డూలను భక్తులకు విక్రయించింది. 2024లో విక్రయించిన 12.15 కోట్ల లడ్డూలతో పోలిస్తే ఇది సుమారు 1.37 కోట్లు అధికం కావడం విశేషం. 2025లో లడ్డూల అమ్మకాల్లో దాదాపు పది శాతం వృద్ధి నమోదైంది. అంతేకాకుండా, డిసెంబర్ 27వ తేదీన ఒక్కరోజే ఏకంగా 5.13 లక్షల లడ్డూలు విక్రయించి టీటీడీ మరో రికార్డు సృష్టించింది. ఏడాది పొడవునా భక్తుల రద్దీ గణనీయంగా పెరగడం, ముఖ్యంగా వైకుంఠ ద్వార దర్శనం వంటి ప్రత్యేక పర్వదినాలు, బ్రహ్మోత్సవాలు, సెలవు రోజుల్లో భక్తులు భారీగా తరలిరావడమే ఈ పెరుగుదలకు ప్రధాన కారణంగా తెలుస్తోంది. లడ్డూ ప్రసాదం నాణ్యత, రుచిపై భక్తుల్లో ఉన్న అచంచల విశ్వాసం, పెరిగిన డిమాండ్‌కు అనుగుణంగా టీటీడీ ఉత్పత్తి సామర్థ్యాన్ని రోజుకు 3.5 లక్షల నుంచి 4 లక్షలకు పెంచడం వంటి చర్యలు కూడా అమ్మకాలు పెరగడానికి దోహదపడ్డాయి. గతేడాది జులై నెలలో ఏకంగా రూ.62.2 కోట్ల విలువైన లడ్డూలు అమ్ముడవడం కూడా ఈ ఏడాది రికార్డులో కీలక పాత్ర పోషించింది.

## రాజ్‌మాకు గిట్టుబాటు ధర లభించక ఆదివాసీ రైతులు ఆవేదన



**గూడెంకొత్తవీధి, పతాకం న్యూస్:** రాజ్‌మాకు గిట్టుబాటు ధర లభించక ఆదివాసీ రైతులు ఆవేదన చెందుతున్నారు. గత ఏడాది ప్రైవేటు వర్తకులు కిలో రూ.90- 100 ధరకు కొనుగోలు చేశారు. ఈ ఏడాది గిరిజన సహకార సంస్థ (జీసీసీ) కిలోకి రూ.90 ధర ప్రకటించినప్పటికి నేటికి కొనుగోలు ప్రారంభించలేదు. రైతులకు ప్రత్యామ్నాయ మార్కెట్ సదుపాయం లేకపోవడంతో ప్రైవేటు వర్తకులు ప్రస్తుతం కిలో రాజ్‌మాను రూ.70-75 ధరకు కొనుగోలు చేస్తున్నారు. దీంతో తాము నష్టపోతున్నామని గిరిజన రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గిరిజన ప్రాంతంలో ఆదివాసీ రైతులు 9,800 హెక్టార్లలో ద్వితీయ వాణిజ్య పంటగా రాజ్‌మాను సాగు చేస్తున్నారు. గత కొన్నేళ్లుగా ప్రకృతి వైపరీత్యాల కారణంగా ఆదివాసీ రైతులకు నాణ్యమైన విత్తనం అందుబాటులో లేకుండాపోయింది. దీంతో సాగు విస్తీర్ణం పడిపోయింది. కూటమి ప్రభుత్వం వచ్చాక 90 శాతం రాయితీపై రాజ్‌మా విత్తనాలను ఖరీఫ్ సీజన్ ప్రారంభంలోనే రైతులకు అందజేసింది. రాజ్‌మాతో పాటు విత్తన శుద్ధి మందులను 50 శాతం రాయితీపై అందజేసింది. గిరిజన రైతులు విత్తన శుద్ధి చేసుకుని నాట్లు వేసుకున్నారు. దీంతో రాజ్‌మా పంటకు తెగుళ్ల పెద్దగా ఆశించలేదు. ఈ ఏడాది రాష్ట్ర ప్రభుత్వం 90 శాతం రాయితీపై పంపిణీ చేసిన రాజ్‌మా గింజల నుంచి అధిక దిగుబడులు వచ్చాయి. ఈ ఏడాది ఎకరానికి గిరిజన రైతులు ఐదు క్వింటాళ్ల దిగుబడిని సాధించారు. ఆశించిన దిగుబడులు వచ్చినప్పటికి మార్కెట్‌లో ధర ఆశాజనకంగా లేకపోవడంతో రైతులు దిగాలు చెందుతున్నారు. ఆదివాసీ వ్యవసాయ, అటవీ ఉత్పత్తులకు మద్దతు ధరను అందించి దళారీ వ్యవస్థను నియంత్రించేందుకు నెలకొల్పిన జీసీసీ రాజ్‌మా పంటకు మార్కెటింగ్ సదుపాయం కల్పించడంలో ప్రకటనలకే పరిమితమైంది. మార్కెటింగ్ ప్రారంభానికి ముందు జీసీసీ రాజ్‌మా గింజలను కిలో రూ.90 ధరకు కొనుగోలు చేస్తామని ప్రకటించింది. మార్కెట్ ప్రారంభమై 20 రోజులు గడుస్తున్నప్పటికి గూడెంకొత్తవీధి మండలంలో జీసీసీ ఒక్క గింజ కూడా కొనుగోలు చేయలేదు. రాజ్‌మా గింజలను కొనుగోలు చేయాలని ఆదివాసీ రైతులు విజ్ఞప్తి చేసినప్పటికి జీసీసీ బ్రాంచి మేనేజర్ కనీసం స్పందించడం లేదని సమాచారం. గిరిజన రైతులు పండించిన రాజ్‌మా గింజలను అమ్ముకునేందుకు ప్రైవేటు వర్తకులే ఆధారమయ్యారు. జీసీసీ మార్కెటింగ్ సదుపాయం కల్పించకపోవడం వల్ల రైతులు అవసరాలు తీర్చుకునేందుకు తప్పనిసరి పరిస్థితుల్లో ప్రైవేటు వర్తకులకు పంటను అమ్ముకుంటున్నారు. ప్రస్తుతం ప్రైవేటు వర్తకులు కిలో రాజ్‌మా రూ.70-75 ధరకు కొనుగోలు చేస్తున్నారు. గత ఏడాదితో పోల్చుకుంటూ ఈ ఏడాది రూ.20-25 ధరను రైతులు నష్టపోవాల్సి వస్తుంది. జీసీసీ నేటికి కొనుగోలు ప్రారంభించకపోవడం వల్ల ప్రైవేటు వర్తకులు సిండికేట్‌గా మారి ధర తగ్గించేశారు. ప్రస్తుతం అంతర్జాతీయ మార్కెట్‌లో రాజ్‌మాకు నాణ్యత ఆధారంగా కిలోకి రూ.120-150 ధర లభిస్తున్నది. అయితే ఆ ధరను రైతులకు అందించడంలో ప్రభుత్వ అధికారులు పూర్తిగా విఫలమయ్యారు.

## పి.ఆర్.టి.యు ఆధ్వర్యంలో ఎంఈఓకు,ఆడిట్ కమిటీ చైర్మన్ డిజినాధ్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు

**కొయ్యూరు, పతాకం న్యూస్:** అల్లూరి జిల్లా,కొయ్యూరు మండలంలో పి.ఆర్.టి.యు కొయ్యూరు మండల శాఖ ఆధ్వర్యంలో గౌరవ ఎంఈఓ(1) ఎల్. రాంబాబును మర్యాదపూర్వకంగా కలిసి 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ సందర్భంగా వారి చేతుల మీదుగానే డైరీలు,క్యాలెండర్లు,పాకెట్ క్యాలెండర్లను ఆవిష్కరించారు.అదేవిధంగా ఉమ్మడి జిల్లాల కన్వీనర్ మరియు రాష్ట్ర ఆడిట్ కమిటీ చైర్మన్ డిజి.నాద్‌కు కూడా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియ జేశారు.ఈ కార్యక్రమంలో పి.ఆర్.టి.యు మండల అధ్యక్షులు వేంపాటి తలుపులు, జనరల్ సెక్రెటరీ గోర పంతులు, గౌరవ అధ్యక్షులు కుంచె మురళి,జిల్లా కార్యవర్గ సభ్యులు లక్కే సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## 87వ వార్డులో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



**గాజువాక, పతాకం న్యూస్:** గాజువాక నియోజకవర్గం 87 వార్డు పరిధి వార్డు తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో గురువారం ఘనంగా నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బొండా జగన్నాధం (జగన్) పాల్గొని వార్డ్ కుటుంబ సభ్యులు మరియు ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ అనంతరం కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ముఖ్య అతిథులు మాట్లాడుతూ గడిచిన ఏడాదిలో వార్డ్ అభివృద్ధి కోసం జీవీఎంసీ నిధులు సుమారు 25 కోట్లు తీసుకురావడం జరిగిందని ఈ నూతన ఏడాదిలో కూడా వార్డ్ అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని, నూతన ఏడాదిలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు విజయరామరాజు, సెక్రెటరీ బోట్టా ప్రకాష్, బిజెపి నాయకులు లక్కరాజు సోమరాజు, అగ్గాల సురేష్, క్లస్టర్ ఇంచార్జ్ సూరిశెట్టి పెంటారావు, బెల్లంకొండ రాజన్ రాజు, డివి అప్పారావు,కర్రీ కన్నారావు, ప్రగడ దానయ్య, పావాడ వెంకటరమణమూర్తి,ద్రోణద్రి అప్పలనాయుడు, సిరసపల్లి బాబురావు, కణితి ఈశ్వరరావు,ఆనంద్ కుమార్,వై. భాస్కరరావు, జీవీ రమణ, జనసేన నాయకులు భాస్కర్ రావు, కర్రీ నరసింగరావు,డీవీ సూరిబాబు, బొడ్డ సన్యాసి,కె. అశోక్ వర్మ,కె. కనకసత్యం, మల్లా రాము,భాగ్య లక్ష్మి,కడుపుట్ల శ్రీను, పోతల కృష?,వై. నాగేశ్వరరావు, జాన్ రమేష్, ఆదినారాయణ,కళ్యాణ్ చెక్రవర్తి,బొడ్డేటి దేముళ్ళు, సుందర్ సునీల్, సైకిల్ షాప్ రాజు,సూరిబాబు,గణేష్, తిరుమల నగర్ అసోసియేషన్ సభ్యులు, సిద్ధార్థ నగర్ అసోసియేషన్ సభ్యులు, గణేష్ నగర్ అసోసియేషన్ సభ్యులు, ఆర్యవైశ్య సంఘం సభ్యులు, శ్రీశ్రీశ్రీ కుంచమంబ కమిటీ సభ్యులు, జీవీఎంసీ సిబ్బంది, సచివాలయం సిబ్బంది, శానిటేషన్ సిబ్బంది, మలేరియా డిపార్ట్మెంట్ సిబ్బంది వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## సహకార రంగం బలోపేతం చేయడమే లక్ష్యం



**అసరవల్లి, పతాకం న్యూస్:** సహకార రంగాన్ని బలోపేతం చేసి, ప్రజలకు చేరువ చేయడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. నగరంలోని స్థానిక అంబేద్క ర్ ఆడిటోరియంలో రాష్ట్రస్థాయి సదస్సు- 2025 ముగింపు వేడుకలు నిర్వహించారు. కేంద్రప్ర భుత్వం 2025ను సహకార సంవత్సరంగా ప్రకటించిందని, దేశ వ్యాప్తంగా 29 కోట్ల మంది సభ్యులు గల ఈ వ్యవస్థ ప్రాముఖ్య తను గుర్తించి ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేసిందన్నారు. డ్వాక్రా బజార్ నిర్వహణకు డీఆర్డీఏ పీడీ కిరణ్‌కుమార్‌కు చెక్కును అంద జేశారు. నాబార్డు సీజీఎం గోపాల్, జీఎం కేవీఎస్ ప్రసాద్, మూడు జిల్లాల డీసీసీబీ అధ్యక్షులు శివ్వాల సూర్యనారాయణ, కిమిడి నాగార్జున, తాతారావు, డీసీఎంఎస్ ఛైర్మన్ చౌదరి అవినాష్, సీఈఓ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. నగరంలోని కంపోస్టు కాలనీకి చంద్రన్న కాల నీగా మార్చాలని స్థానికుల విజ్ఞప్తి మేరకు తగు చర్యలు తీసుకోవాలని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశించారు. కాలనీలో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఎమ్మెల్యే గొండు శంకర్, కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌తో కలిసి ఆవిష్కరించారు. నగరంలో బలగ ప్రాంతంలో సీసీ రోడ్లను మంత్రి అచ్చెన్నా యుడు ప్రారంభించారు. కార్యక్రమంలో ముని సిపల్ కమిషనర్ ప్రసాదరావు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## కృష్ణారావు ఆచరించిన మహాత్మాగాంధీ సత్యసంధత పాత్రికేయులకు స్ఫూర్తి



**అవనిగెడ్డ, పతాకం న్యూస్:** మహాత్మాగాంధీ అనుసరించిన బలమైన ఆయుధం సత్య సంధతను ఆచరించిన ఎంవీ కృష్ణారావును జర్నలిస్టులు స్ఫూర్తిగా తీసుకోవాలని సీఆర్ మీడియా అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్ పిలుపునిచ్చారు. ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి, దివిసీమ గాంధీ స్వర్గీయ మండలి వెంకట కృష్ణారావు శత జయంతి వేడుకల సందర్భంగా అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ఆధ్వర్యంలో అవనిగడ్డ గాంధీ క్షేత్రంలో సీనియర్ పాత్రికేయులకు మండలి కృష్ణరాయ పురస్కారాలు ప్రదానం చేశారు. నియోజకవర్గ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్, సోషల్ మీడియా విలేకరులను ఘనంగా సత్కరించారు. ముఖ్య అతిథి ఆలపాటి సురేష్ కుమార్, ఆత్మీయ అతిధులుగా విచ్చేసిన ఆకాశవాణి మాజీ డైరెక్టర్ ముంజులూరి కృష్ణకుమారి, ఎన్ఆర్ఐ కిరణ్ ప్రభ దంపతులతో ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్, ఈనాడు సబ్ ఎడిటర్ టీడీ ప్రసాద్, సీనియర్ పాత్రికేయులు కలిసి ఎంవీ కృష్ణారావు విగ్రహానికి ఘనంగా నివాళులు అర్పించారు. ఆలపాటి సురేష్ మాట్లాడుతూ జర్నలిస్టులు, జర్నలిజం వృత్తి, భాష, భాషాభివృద్ధి, సారస్వతం, సాహిత్యంపై అనురక్తి, ఆసక్తి కలిగిన మండలి బుద్ధప్రసాద్ ఎమ్మెల్యేగా ఉండటం ఈ నియోజకవర్గ విలేకరుల అదృష్టం అన్నారు. భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఏర్పడిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మంత్రులలో తెలుగు భాష కోసం కృషి చేసిన ఇద్దరంటే ఇద్దరు ఉమ్మడి రాష్ట్ర మంత్రులు మండలి వెంకట కృషా?రావు, మండలి బుద్ధప్రసాద్ మాత్రమే అని నిస్సందేహంగా చెప్పవచ్చు అన్నారు. మహాత్మా గాంధీ అనుసరించిన సత్యసంధత, అహింస, నిరాడంబరతను కృష్ణారావు జీవితాంతం అనుసరించారని, రాజకీయ నాయకుల్లో కృష్ణారావు మహనీయుడు అన్నారు. కృష్ణారావు స్ఫూర్తితో విలేకరులు తమ వార్తల్లో సత్య సంధత పాటించాలన్నారు. తెలుగు భాష అభివృద్ధికి, భాషను సుసంపన్నం చేసేందుకు విలేకరులు కృషి చేయాలన్నారు. మీడియాలో మంచి భాషను పెంచేందుకు సోషల్ మీడియా ద్వారా కృషి చేయాలన్నారు. తన వ్యక్తిత్వం, సేవా నిరతి, సేవానిరతితో ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానం పొందిన ఎంవీ కృష్ణారావు కృషిని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ కొనసాగిస్తున్నారన్నారు. మండలి వెంకట కృష్ణారావుతో కలిసి పనిచేసిన సీనియర్ జర్నలిస్టులు నిమ్మరాజు చలపతిరావు, ముదిగొండ శాస్త్రి, దాసరి ఆళ్వార్ స్వామి, చలాది పూర?చంద్రరావు, కస్తూరి వెంకట వరప్రసాద్, బీడీ ప్రసాద్, మోదుమూడి రామారావు, కొత్తపల్లి భుజంగరావు, దీవి సారంగపాణి అయ్యంగార్, తలశిల నాగేశ్వరరావు, సింహాద్రి కృష్ణప్రసాద్, కోట సుబ్బారావు, పీ.భావన్నారాయణ, కే.వీ.కృష్ణారావు, సూర్యనారాయణలకు, ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు విడియాల చక్రవర్తికి, ఫోటోగ్రాఫర్లకు ఎమ్మెల్యే బుద్ధప్రసాద్, నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ అతిధుల చేతులమీదుగా "మండలి కృష్ణరాయ పాత్రికేయ మిత్ర పురస్కారాలు" అందచేశారు. నియోజకవర్గ విలేకరులను సత్కరించారు.

## కూటమి పాలనలో అద్భుత విజయాలు



**బొబ్బిలి, పతాకం న్యూస్:** కూటమి పాలనలో ఎన్నో అదుతే విజయాలను సాధించగలిగామని ఎమ్మెల్యే బేబీనాయన అన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని చైర్మన్ చాంబర్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రధాని మోదీ సహకారంతో రాష్ట్రం ప్రగతి పథంలో పయనిస్తోందన్నారు. సీఎం చంద్రబాబు అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారన్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రానికి ఎంతో నష్టం జరిగిందన్నారు. ఆ ఆ నష్టాన్ని భర్తీ చేసేందుకు చంద్రబాబు, పవన్‌కల్యాణ్ ఎంతో శ్రమిస్తున్నారన్నారు. పారాది నూతన వంతెనను మే ప్రారంభిస్తామన్నారు. ఇప్పటికే రోడ్లన్నీ బాగుచేశామని, మరో రూ.15 నుంచి 20 కోట్లు రోడ్ల కోసం మంజూర య్యాయన్నారు. లోచర్ల, శివడవలస ఎత్తిపోతల పథకాలకు సీఎం త్వరలో నిధులు విడుదల చేస్తారన్నారు. సువర?ముఖి నుంచి బొబ్బిలికి తాగునీటి సరఫరా పథకానికి టెండరు ప్రక్రియ పూర్తయిందన్నారు. సమావేశంలో మున్సిపల్ చైర్మన్ రాంబార్కి శరత్‌బాబు, పట్టణ టీడీపీ అధ్యక్షుడు గెంబలి శ్రీనివాసరావు, కౌన్సిలర్లు, టీడీపీ నాయకులు వెలగాడ హైమావతి, బొత్స రమేశ్, కాకల వెంకటరావు, కళ్యంపూడి సత్య నారాయణ, దిబ్బగోపి, వాసు తదితరులు పాల్గొన్నారు.

## గుంటూరు శివా గ్రీన్ వ్యాలీలో అంబరాన్ని తాకిన నూతన సంవత్సర సంబరాలు



**గుంటూరు, పతాకం న్యూస్:** గుంటూరు నగరంలోని అతి పెద్ద కాలనీల్లో ఒకటైన గోరంట్లలోని ' శివా గ్రీన్ వ్యాలీ ' లో బుధవారం రాత్రి నూతన సంవత్సర సంబరాలు అంబరాన్ని తాకాయి. తొలుత మిమిక్రీ స్టార్ సిల్వెస్టర్ చే మిమిక్రీ, వెంట్రిలాక్విజం బొమ్మతో చిన్నారులచే మాట్లాడించటం జరిగింది. తదుపరి ఆవుల రాము బృందం చే సంగీత కార్యక్రమాలు, కాలనీ బాల బాలికలతో నృత్య కార్యక్రమాలు జరిగాయి. ఈ సందరరేగా కాలనీ అధ్యక్షులు కందుల యుగంధర్, కార్యదర్శి సోదా శివరాం, ఉపాధ్యక్షులు రమణమూర్తి, సంయుక్త కార్యదర్శి నరసింహ స్వామి, కాలనీ పెద్దలు గుంజుపల్లి భాస్కర్ తో పాటు సిల్వెస్టర్ కు అత్యంత సన్నిహితులైన సీనియర్ జర్నలిస్ట్ నిమ్మరాజు చలపతిరావు, తూములూరి రాజేంద్రప్రసాద్ లు సిల్వెస్టర్ ను శాలువాలతో ఘనంగా సత్కరించారు. దాదాపు 11 వేల కార్యక్రమాలను నిర్వహించిన సిల్వెస్టర్ ను కేంద్ర ప్రభుత్వం గుర్తించి ' పద్మశ్రీ ' అవార్డు తో సత్కరిస్తే ఆ కళనే గౌరవించినట్లు కాగలదంటూ వక్తలు ప్రస్తావించారు

## రోజూ రెండు గంటలు పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేద్దాం

**విశాఖపట్నం, పతాకం న్యూస్:** రోజూ రెండు గంటలు పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేద్దామని గ్రీన్ క్లైమేట్ టీంఎన్‌జిఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం పిలుపునిచ్చారు. గురువారం ఉదయం ఎం వి పి కాలనీ లోని ఎ ఎస్ రాజా మహిళా జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం కాసు అధ్యక్షతన హరిత నూతన సంవత్సర వేడుకలు గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జిఒ నిర్వహించడం జరిగింది. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సరమంతా భవిష్యత్తు తరాలకు మార్గదర్శకంగా పర్యావరణ పరిరక్షణకు కృషి చేద్దాం అన్నారు. మన ఇంటి మీద, చుట్టూతా ఆకుకూరలు కూరగాయలు పండించుదాం. అందరికీ అవగాహన కల్పించుదాం అన్నారు. విత్తనాలు ఇచ్చి పుచ్చుకునే పురాతన విధానం కొనసాగిద్దాం అని వివరించారు. డ్రోన్ల సహాయం తో కొండలూ, గుట్టలూ, సముద్ర, నదీ తీరం ప్రాంతాలలో దేశీయ విత్తనాలు చల్లుదాం అని పిలుపునిచ్చారు. పర్యావరణ సాంస్కృతిక కార్యక్రమాలతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగుతుందన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం కాసు మాట్లాడుతూ విత్తనాల బంతులు తయారు చేసి అడవుల్లో పచ్చదనం వెల్లివిరిసేలా చేద్దాం అన్నారు. పర్యావరణ హితంగా జీవించుదాం అన్నారు. గో ఆధారిత ప్రకృతి వ్యవసాయదారుల సంఘం జిల్లా అధ్యక్షులు దాట్ల సుబ్రహ్మణ్య వర్మ మాట్లాడుతూ ఈ నెల 13 వ తేదీన బీచ్ రోడ్ లో లక్ష ఆవు పేడ పిడకలతో భోగీ మంట వేస్తాం అని దానిని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేంగొ మేన్ అప్పాజీ, యాక్షన్ ఎయిడ్ కరా?టక ప్రాజెక్ట్స్ సంస్థ అనకాపల్లి హెచ్ ఆర్ డి ఐ కృష? కుమారి, గ్రీన్ వాలంటీర్ జె రాజేశ్వరి, కళాశాల లెక్చరర్లు, విద్యార్థులు మాట్లాడారు. ముందుగా హరిత నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా గ్రీన్ క్లైమేట్ టీం విద్యార్థులకు, లెక్చరర్లకూ

## పేట్రేగుతున్న సైబర్ నేరాలు



**అమరావతి, పతాకం న్యూస్:** నేటి డిజిటల్ యుగంలో సాంకేతికత ఎంత వేగంగా విస్తరిస్తోందో, అంతే వేగంతో సైబర్ నేరగాళ్లు అమాయక ప్రజలను బురిడీ కొట్టిస్తున్నారు. ముఖ్యంగా సీనియర్ సిటిజన్లే లక్ష్యంగా, విదేశీ గడ్డపై నుంచి భారతీయుల ఖాతాలను ఖాళీ చేస్తున్నారు. గత రెండేళ్లలోనే బాధితులు దాదాపు రూ.1,789 కోట్లను కోల్పోయారు. ఒకవైపు వేల సంఖ్యలో కేసులు నమోదవుతుంటే, మరోవైపు రికవరీ మాత్రం నామమాత్రంగానే ఉండటం ఆందోళన కలిగిస్తోంది. పోలీసులు ఆధునిక సాఫ్ట్‌వేర్ టూల్స్‌తో దర్యాప్తును వేగవంతం చేస్తున్నప్పటికీ, నేరగాళ్ల నెట్‌వర్క్ అంతర్జాతీయ స్థాయికి విస్తరించడం సవాలుగా మారింది. రాష్ట్రంలో సైబర్ కేసులు నమోదనేది కేవలం సాంకేతికంగా ఓ సంఖ్యగా కనబడుతున్నప్పటికీ.. పోగొట్టుకున్న నగదును తిరిగి తీసుకొచ్చి వారికి అందించడం పోలీస్‌శాఖకు ఓ సవాలుగా మారింది. పోలీస్‌శాఖ ఆధునిక సాంకేతికతను వినియోగిస్తున్నామని చెబుతున్నప్పటికీ వైట్ కాలర్ నేరాల్లో రికవరీలను గమనిస్తే పేలవంగా కనబడుతుందనడంలో ఎటువంటి సందేహం లేదు. సైబర్, డిజిటల్ నేరాలకు పాల్పడే వారు ఇతర దేశాల్లో ఉంటూ ఆపరేట్ చేయడంతోపాటు నగదు బదిలీ అయిన నిమిషాల్లోనే ఆ నగదు విదేశాలకు బదిలీ కావడం, క్రిప్టో కరెన్సీగా నేరస్తుల వెనుక ముఠాలు పనిచేస్తుండటంతో రికవరీ కష్టంగా మారిందని పోలీస్ ఉన్నతాధికారులే పేర్కొంటున్నారు. సైబర్ కేసులు 2024లో 66,507 నమోదు కాగా, ఈ ఏడాది (2025) ఇప్పటి వరకు 62,414 నమోదయ్యాయి. ఇందులో గతేడాది 2,877 కేసులు, ఈ ఏడాది 2,332 కేసులు ఎఫ్ఐఆర్ అయినట్లు పోలీస్ రికార్డులు వెల్లడిస్తున్నాయి. అధికారిక లెక్కల ప్రకారం.. రెండేళ్లలో ప్రజలు నష్టపోయింది రూ.1,789 కోట్లు కాగా, ఇందులో గతేడాది రూ.974 కోట్లు, ఈ ఏడాది రూ.815 కోట్లుగా ఉంది. ఇందుకు సంబంధించి గతేడాది రూ.123 కోట్లు, ఈ ఏడాది రూ.98 కోట్లను బ్యాంకుల్లో విత్ హోల్డ్‌లో పోలీస్‌శాఖ పెట్టించగలిగింది. ఇక నష్టపోయిన నగదులో గతేడాది రూ.4.7 కోట్లు, ఈ ఏడాది కేవలం రూ.3 కోట్లను రాబట్టగలిగింది. ఇక ఆర్థిక నేరాలకు సంబంధించి గతేడాది 7,667 కేసులు నమోదు కాగా, ఈ ఏడాది 8,034 కేసులు నమోదై 4.78 శాతం వృద్ధి రేటు కనబడుతోంది. ముఖ్యంగా సీనియర్ సిటిజన్లను లక్ష్యంగా చేసుకుని, మభ్యపెట్టి డిజిటల్ మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయి. ఇందులో అత్యధికంగా చీటింగ్, నేరపూరిత సంఘటనలు, నమ్మకద్రోహాలు వంటి ఘటనలు వల్ల కేసులు పెరుగుతున్నట్లు పోలీస్‌శాఖ పేర్కొంటోంది. రాష్ట్ర వ్యాప్తంగా నేరాల నియంత్రణకు డ్రోన్లు, సిసి టివిలు, ఎఐ హాక్‌థాన్, ఎఐ టూల్స్‌ను కూడా ఉపయోగిస్తున్నామని వార్షిక నివేదికలో పోలీస్‌శాఖ వెల్లడించింది.

## సెలక్షన్ గ్రేడ్ మున్సిపాలిటీగా తణుకు




**తణుకు, పతాకం న్యూస్:** తణుకును గ్రేడ్-1 నుంచి సెలక్షన్ గ్రేడ్ మునిసిపాలిటీగా అప్ గ్రేడ్ చేస్తూ మున్సిపల్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సురేష్‌కుమార్ బుధవారం ఉత్తర్వులు జారీచేశారు. ఇప్పటి వరకు జిల్లాలో భీమవరం, తాడేపల్లిగూడెం మాత్రమే సెలక్షన్ గ్రేడ్ మునిసిపాలిటీలు కాగా.. ఇప్పుడు తణుకు మూడోది. పన్నుల చెల్లింపు, ఆదా యం వృద్ధిలో ఈ పట్టణం ఎప్పుడూ ముందుంటుంది. తాజాగా సెలక్షన్ గ్రేడ్ రావడంతో మునిసిపాలిటీకి అదనం గా సిబ్బంది పెరగడంతోపాటు కేంద్ర ప్రభుత్వ నిధులు ఎక్కువగా వచ్చే అవకాశం ఉంది. ఫలితంగా రోడ్లు, డ్రెయి న్లు, తాగునీరు, విద్యుత్ దీపాలు మరింత మెరుగుపడ తాయి. ఉద్యోగులకు పదోన్నతులు పెరుగుతాయి. ఫలితం గా పట్టణం మరింత వేగంగా అభివృద్ధి చెందుతుంది.

## నకిలీ ఇంజన్ ఆయిల్ తయారీ ముఠా గుట్టు రట్టు



**మదినేపల్లి, పతాకం న్యూస్:** ముదినేపల్లి కేంద్రంగా నిర్వహి స్తున్న నకిలీ ఇంజన్ ఆయిల్ తయారీ ముఠా గుట్టు రట్టయ్యింది. ఎస్ఐ వీరభద్రరావు తెలిపిన వివరాలు ప్రకారం.. ముదినేపల్లికి చెందిన కె వెంకట సురేష్, పి.నరేంద్ర నకిలీ ఇంజన్ ఆయిల్ తయారీకి పాల్పడుతూ కొంత కాలంగా వాహనాల యజమానులను మోసం చేస్తున్నారు. సమాచారం అందడంతో సురేష్ ఇంటిని తనిఖీ చేశారు. నరేంద్రతో కలిసి నకిలీ ఇంజన్ ఆయిల్ తయారు చేస్తున్నట్లు గుర్తించారు. ఇందుకు వినియో గిస్తున్న రసాయనాలు, నకిలీ కాప్ సీలింగ్ మెషీన్, తూకం యంత్రం, వివిధ బ్రాండెడ్ ఆయిల్ లేబుళ్లు, ఖాళీ టిన్నులు గుర్తించారు. జేసీబి హైడ్రాలిక్, బజాజ్ సర్వో ఆయిల్స్ తదితర కంపెనీల పేర్లతో నకిలీ యాడ్‌బ్లూను తయారు చేసి మోటార్ మోకానిక్‌లకు సరఫరా చేస్తూ మోసం చేస్తున్నట్లు బయటపడిందని ఎస్ఐ వివరించారు. దీనివల్ల పర్యావరణానికి కూడా హాని కలిగిస్తున్నారని చెప్పారు. వీరిరువురికి ఇతర ప్రాంతాలకు చెందిన వారి సహకారం కూడా ఉన్నట్లు పోలీసులు భావిస్తున్నారు.

# రాష్ట్ర వ్యాప్తంగా అంబరాన్నంటిన నూతన సంవత్సర వేడుకలు



**అమరావతి, పతాకం న్యూస్:** రాష్ట్రవ్యాప్తంగా కొత్త ఏడాదికి ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. టపాసుల మోతలు, కేక్ కటింగ్‌లు, డీజే శబ్దాల మధ్య 'హ్యాపీ న్యూఇయర్' అంటూ హోరెత్తించారు. కళాశాలల్లో యువతీ, యువకులు నృత్యాలతో కేరింతలు కొట్టారు. నగరాలు, పట్టణాలు మొదలుకొని గ్రామాల్లోని ప్రజలు వీధుల్లోకి వచ్చి వేడుకల్లో పాల్గొన్నారు. 2026కు స్వాగతం పలుకుతూ రాష్ట్రవ్యాప్తంగా సంబరాలు అంబరాన్నంటాయి. అర్ధరాత్రి వరకూ నృత్యాలతో సందడి చేసిన యువత అర్ధరాత్రి 12 గంటలు దాటాక కేకులు కోసి కొత్త ఏడాదికి ఘన స్వాగతం పలిపారు. గుంటూరులో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. కమ్మజన సేనాసమితి వసతి గృహంలో విద్యార్థినిలు ఆటపాటలతో సందడి చేశారు. నూతన ఏడాదిలో కొత్త లక్ష్యాలను నిర్దేశించుకుని ముందుకుసాగుతామని చెప్పారు.

విజయవాడ వాసులూ పాత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ కొత్త సంవత్సరాన్ని స్వాగతించారు. కొన్నిగృహసముదాయాల్లో కుటుంబసమేతంగా నృత్యాలు చేశారు. కొత్త సంవత్సరంలో అందరూ బాగుండాలని ఆకాంక్షించారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పుకునేందుకు వచ్చిన వారితో విశాఖ ఆర్కేబీచ్ జనసంద్రమైంది. సాగరతీరంలో కేకులు కోసి పరస్పరం శుభాకాంక్షలు చెప్పుకున్నారు. బీచ్ రోడ్‌లో బైక్‌లు, కార్లు రాకుండా పోలీసులు నిలువరించారు.

నెల్లూరు స్మార్ట్ స్ట్రీట్లో మంత్రి నారాయణ ప్రజల మధ్య కేక్ కట్ చేశారు. ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. నెల్లూరు వీఆర్‌సీ సెంటర్ వద్ద యువకులు సంబరాలు చేసుకున్నారు. ఒంగోలులో ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ కేకు కోసి పార్టీ శ్రేణులకు తినిపించారు. తనను కలిసేందుకు వచ్చిన వారికి శుభాకాంక్షలు తెలిపారు. యర్రగొండపాలెం సమీపంలోని ఎన్టీఆర్? కూడలి వద్ద యువత సంబరాలు చేసుకున్నారు. ఎస్పై చౌడయ్య కేక్ కట్ చేశారు.

కర్నూలు కొండారెడ్డి బురుజు వద్ద జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆధ్వర్యంలో పోలీసు ఉన్నతాధికారులు కేక్ కోసి నూతన ఏడాదికి స్వాగతం పలికారు. కొత్త సంవత్సరంలో అందరూ బాగుండాలని ఎస్పీ ఆకాంక్షించారు. అనంతపురంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. టవర్ క్లాక్ వద్ద జిల్లా ఎస్పీ జగదీష్ వేడుకలను పరిశీలించారు. తిరుపతిలో నూతన ఏడాది సందర్భంగా ర్యాంప్ వాక్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నూతన సంవత్సర వేడుకలు అంబరాన్నంటాయి. 2026 సంవత్సరానికి రాష్ట్రప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. యువత ఆటపాటలతో ఉత్సాహంగా జరుపుకున్నారు. యువతీ యువకులు నృత్యాలు, పాటలతో హోరెత్తించారు. ఇళ్లు, కాలనీ వీధుల్లో చిన్నారులు, మహిళలు సందడి చేశారు. మహిళలు రంగవల్లులతో కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు. పల్లె, పట్నం, నగరవాసులు నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. విజయవాడ, గుంటూరు, ఒంగోలు, విశాఖలో, తిరుపతి, కడప, కర్నూలు, నెల్లూరులో ప్రజలు న్యూ ఇయర్ వేడుకలు జరుపుకున్నారు.

విశాఖలో నూతన సంవత్సర వేడుకలు మిన్నంటాయి. ఆర్కే బీచ్‌లో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. న్యూ ఇయర్ సందరరేగా ఆర్కే బీచ్‌కు పెద్దఎత్తున నగరవాసులు వచ్చారు. యువత బీచ్‌లో కేక్‌లు కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. విశాఖ సముద్రతీరంలో ఆట, పాటలతో కేరింతలు కొట్టారు. రాత్రి విశాఖ బీచ్ రోడ్‌లో కార్లు, బైకులకు పోలీసులు అనుమతి ఇవ్వలేదు. బీచ్ రోడ్డులో పోలీసుల బందోబస్తు నడుమ న్యూ ఇయర్ వేడుకలు జరుపుకున్నారు.

## రికార్డు స్థాయిలో జీఎస్టీ ఆదాయం... డిసెంబరులో భారీ వసూళ్లు




**న్యూఢిల్లీ, పతాకం న్యూస్:** దేశ ఆర్థిక వ్యవస్థ పురోగతిని సూచిస్తూ వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) వసూళ్లు మరోసారి ఆశాజనకమైన వృద్ధిని నమోదు చేశాయి. 2025 డిసెంబరు నెలలో జీఎస్టీ ద్వారా ప్రభుత్వానికి రూ.1,74,550 కోట్ల ఆదాయం సమకూరినట్లు కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ గురువారం విడుదల చేసిన అధికారిక గణాంకాలు వెల్లడించాయి. 2024 డిసెంబరులో నమోదైన రూ.1,64,556 కోట్లతో పోలిస్తే ఇది 6.1 శాతం అధికం కావడం గమనార్హం. పండుగల సీజన్ తర్వాత కూడా దేశంలో ఆర్థిక కార్యకలాపాలు బలంగా కొనసాగుతున్నాయనడానికి ఈ గణాంకాలు నిదర్శనంగా నిలుస్తున్నాయి. డిసెంబర్ నెల వసూళ్లలో సెంట్రల్ జీఎస్టీ వాటా రూ.34,289 కోట్లు కాగా, స్టేట్ జీఎస్టీ వాటా రూ.41,368 కోట్లుగా ఉంది. ఇక ఇంటిగ్రేటెడ్ జీఎస్టీ ద్వారా అత్యధికంగా రూ.98,894 కోట్లు వసూలయ్యాయి. రుణ బకాయిల చెల్లింపుల కోసం తాత్కాలికంగా కొనసాగిస్తున్న జీఎస్టీ పరిహార సెస్ రూపంలో ప్రభుత్వానికి మరో రూ.4,551 కోట్లు అందాయి. ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు ఈ సెస్ ద్వారా మొత్తం రూ.88,385 కోట్లు వసూలయ్యాయి. మరోవైపు, డిసెంబరులో జీఎస్టీ రిఫండుల రూపంలో రూ.28,980 కోట్లను ప్రభుత్వం వెనక్కి చెల్లించింది. కొన్ని విలాసవంతమైన వస్తువులపై 40 శాతం వంటి కొత్త పన్నుల శ్లాబులు ప్రవేశపెట్టినప్పటికీ, పొగాకు, పాన్ మసాలా వంటి వాటిపై సెస్ కొనసాగుతోంది. సెప్టెంబర్ 22 నుంచి కొన్ని వస్తువులపై పన్ను రేట్లు తగ్గించినప్పటికీ, వినియోగదారుల నుంచి డిమాండ్ పెరగడం వల్ల వసూళ్లు పెరగడం విశేషం. ఇదే సమయంలో, పొగాకు ఉత్పత్తులపై కొత్త పన్నుల విధానాన్ని అమలు చేసేందుకు కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ గురువారం పలు నోటిఫికేషన్లు జారీ చేసింది. ఈ కొత్త నిబంధనలు 2026 ఫిబ్రవరి 1 నుంచి అమల్లోకి రానున్నాయి. ఇటీవలి పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో ఆమోదం పొందిన సెంట్రల్ ఎక్సైజ్ (సవరణ) చట్టం-2025 ఫిబ్రవరి 1 నుంచి అమల్లోకి వస్తుందని స్పష్టం చేసింది. ఈ చట్టం పొగాకు ఉత్పత్తులపై కొత్త ఎక్సైజ్ సుంకం రేట్లను నిర్దేశిస్తుంది. దీనితో పాటు, పాన్ మసాలా తయారీపై సెస్ విధించే హెల్త్ సెక్యూరిటీ సే నేషనల్ సెక్యూరిటీ యాక్ట్, 2025 కూడా అదే తేదీ నుంచి అమల్లోకి రానుంది.

## గిరిజన ప్రాంతాల జిల్లాల్లో బస్సు డిపోలు, బస్సుల సంఖ్య పెంచాలి : .శ్రీనివాసరావు



**విజయవాడ, పతాకం న్యూస్:** గిరిజన ప్రాంతాల జిల్లాల్లో బస్సు డిపోలు, బస్సుల సంఖ్య పెంచాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వానికి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాస రావు లేఖ రాశారు. దీనికి సంబంధించి గురువారం ఆయన లేఖను విడుదల చేశారు. కొత్తగా ఏర్పడిన పోలవరం జిల్లాలో రంపచోడవరం, చింతూరులో అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులో ఆర్టీసీ బస్సు డిపోలు ఏర్పాటు చేయాలని సిపిఐ (యం) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తున్నదన్నారు. ఈ గిరిజన ప్రాంత జిల్లాలో బస్సుల సంఖ్య పెంచాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సిపిఐ (యం) కోరుతున్నదని పేర్కొన్నారు. కొత్తగా ఏర్పడిన పోలవరం జిల్లాలో ఒక్క ఆర్టీసీ బస్సు డిపో లేకపోవడం శోచనీయమన్నారు. రంపచోడవరం, చింతూరు ప్రాంతాలకు బస్సు డిపోలు కేటాయించాలని సిపిఐ(యం) డిమాండ్ చేస్తున్నదన్నారు. చింతూరు నుండి భద్రాచలంకు, రంపచోడవరం నుండి రాజమండ్రికి నిరంతరం ప్రయాణాలు జరుగుతూ ఉంటాయని, గిరిజనుల పట్ల వివక్ష చూపించకుండా నూతన జిల్లాకు కావలసిన అన్ని మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని అప్పుడే కొత్త జిల్లా ఏర్పాటు చేసిన ఫలితం ఆ ప్రాంత ప్రజలకు అందుతుంది అని తెలిపారు. అలాగే అల్లూరి సీతారామరాజు జిల్లాలో కేవలం జిల్లా కేంద్రంలో మాత్రమే బస్సు డిపో ఉన్నదని తెలిపారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలలో పాడేరుతో పాటుగా అరకులో కూడా డిపో ఏర్పాటు చేయాలని గిరిజన ఉత్పత్తుల రవాణాకు ఇది ఎంతో అవసరం అని వివరించారు. ఏజెన్సీలో ప్రజా రవాణా వ్యవస్థను బలోపేతం చేయడానికి ప్రత్యేక సర్వీసులు నడపాలని కోరారు. గిరిజన ప్రాంతాల్లో బస్సులు లేక ప్రజలు ప్రైవేటు వాహనాల మీద ఆధారపడుతున్నారనీ, దీనివల్ల ఆర్థిక దోపిడీతో పాటుగా సురక్షిత ప్రయాణానికి ప్రజలు దూరమవుతున్నారని చెప్పారు. మహిళలకు స్త్రీ శక్తి పథకం అమలు చేసిన తర్వాత పల్లె వెలుగు, ఎక్స్ప్రెస్లు, మెట్రో బస్సులు తగ్గిపోయాయని ప్రయాణికుల నుండి విమర్శలు వస్తున్న నేపథ్యంలో %ొా% బస్సుల సంఖ్య పెంచటం మరింత అవసరం ఉంది%ొా%. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే గిరిజన ప్రాంత జిల్లాలో బస్సు డిపోలు సంఖ్య పెంచాలని సిపిఐ (యం) కోరుతున్నదని వి.శ్రీనివాసరావు లేఖలో పేర్కొన్నారు.

# 'పీరియడ్స్ పెయిన్' బాధపెడుతుందా?



పీరియడ్స్ టైంలో పలు ఆరోగ్య సమస్యలు ఎదురవడం సర్వసాధారణం. ఇలాంటప్పుడు కడుపునొప్పి, నడుంనొప్పి, చిరాకు, ఒత్తిడి, ఆందోళన లాంటి సమస్యలతో చాలామంది ఇబ్బంది పడుతుంటారు. అయితే, ఈ సమస్యల నుంచి ఉపశమనం పొంది సౌకర్యంగా, ఉల్లాసంగా ఉండాలంటే కొన్ని చిట్కాలు పాటించాలంటున్నారు నిపుణులు. మరి, అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం!

పీరియడ్స్ టైంలో కొంతమంది పొత్తి కడుపు నొప్పితో బాధపడుతుంటారు. ఈ నొప్పిని భరించలేక కొందరు పెయిన్ కిల్లర్స్ వేసుకుంటారు. కానీ, వీటిని తరచూ వాడడం అంత మంచిది కాదంటున్నారు నిపుణులు. కాబట్టి, ఇలాంటి మాత్రలకు బదులు హీట్ ప్యాక్ లేదా వేడి నీళ్ల బాటిల్‌తో కాపడం పెడితే నొప్పిని దూరం అవుతుంది. ఆ తర్వాత కాస్త గోరువెచ్చటి నీటితో స్నానం చేసినా మనసుకు ప్రశాంతంగా ఉండటంతో పాటు హాయిగా నిద్రపడుతుంది. హీటింగ్ ప్యాడ్, వేడి నీటి బాటిల్ లేదా మీ పొత్తి కడుపుపై ??హీట్ ప్యాచ్ ఉపయోగించడం వల్ల ఎఠీఠీతు నొప్పులు తగ్గుతాయని %ఖుఎ-శీఎశ్రీఱఅఱఎ% అధ్యయనం పేర్కొంది.

నెలసరి సమయంలో వచ్చే నడుంనొప్పి, కడుపునొప్పి, కాళ్లు లాగడం, ఇతర ఒంటి నొప్పుల నుంచి ఉపశమనం పొందడానికి అత్యవసర నూనెలు ఎంతగానో సహాయపడతాయట. ఈ క్రమంలో నొప్పి వచ్చే చోట పెప్పర్‌మెంట్, రోజ్‌మేరీ, లావెండర్ ఇలా ఏదో ఒక ఎసెన్షియల్ ఆయిల్‌తో కాస్త మర్దనా చేస్తే త్వరిత ఉపశమనం కలుగుతుందని నిపుణులు చెబుతున్నారు


ఇలాంటి సమయంలో మనం తీసుకునే ఆహారంలో కూడా కొన్ని మార్పులు చేసుకోవాలి. ఇందుకోసం క్యాల్షియం విరివిగా లభించే పాలు, పాల పదార్థాలు, పాలకూర, తృణధాన్యాలు, గింజలు, విత్తనాలు వంటివి మన రోజువారీ ఆహారంలో భాగం చేసుకోవాలంటున్నారు నిపుణులు. ఇవి నెలసరి సమయంలో వచ్చే నొప్పిని తగ్గించడంతో పాటు మూడ్ స్వింగ్స్, ఆహారం ఎక్కువగా తినాలన్న కోరికను అదుపు చేయడంలో తోడ్పడతాయట. అలాగే, సాయంత్రం స్నాక్స్ సమయంలో నూనె పదార్థాలు కాకుండా విటమిన్లు, ఖనిజాలు ఎక్కువగా లభించే నట్స్, పండ్లు, కాయగూరలు తీసుకోవడం వల్ల జీవక్రియల పనితీరు మెరుగుపడుతుందట. అంతేకాకుండా, మెగ్నీషియం ఎక్కువగా ఉండే డార్క్ చాక్లెట్ తీసుకోవడం వల్ల శరీరంలో ఎండార్ఫిన్లు విడుదలై మనసును ఉత్తేజపరుస్తాయని నిపుణులు అంటున్నారు. ఈ క్రమంలో టీ, కాఫీ, ఉప్పు, మసాలా పదార్థాలను తగ్గించాలని సూచిస్తున్నారు.

పీరియడ్స్ టైంలో వచ్చే నొప్పులను తగ్గించుకోవడానికి తాజా పండ్లు, ఆకుకూరలు, మొలకెత్తిన గింజలు, డ్రై ఫ్రూట్స్, ఎక్సర్?సైజ్ చేయడం వల్ల కడుపునొప్పి, నడుం నొప్పి వంటివి తగ్గుతాయని డాక్టర్లు చెబుతున్నారు.

అంతేకాదు, పీరియడ్స్? టైంలో నీళ్లు ఎక్కువగా తాగాలి. గోరువెచ్చటి నీళ్లు తాగితే మరింత ఉపశమనం కలుగుతుందని నిపుణులు చెబుతున్నారు. దీనివల్ల బాడీలో నొప్పి ఉన్న కండరాలకు రక్తప్రసరణ సక్రమంగా జరిగి నొప్పి నుంచి ఉపశమనం కలిగే అవకాశం ఉందట. ఇక నీటి శాతం ఎక్కువగా ఉండే కీరా దోస, పుచ్చకాయ వంటి తాజా పండ్లు, కాయగూరలు ఎక్కువగా తీసుకోవాలని సూచిస్తున్నారు.

ఈ టైంలో ఏ పని చేయాలన్నా శరీరం సహకరించదు. అలసట, చిరాగ్గా ఉంటుంది. ఈ నేపథ్యంలో చిన్న చిన్న వ్యాయామాలు, యోగా, ధ్యానం వంటివి చేయడం చాలా మంచిదని నిపుణులు సూచిస్తున్నారు. వీటివల్ల శరీరానికి శక్తి అందడంతో పాటు పీరియడ్స్ టైంలో ఎదురయ్యే ఒత్తిడి, మూడ్ స్వింగ్స్, తదితర సమస్యల నుంచి ఉపశమనం కలుగుతుందట. అయితే, మీరు ఎంచుకునే ఎక్సర్‌సైజ్‌లు పొత్తి కడుపు, నడుముపై ఒత్తిడి పడకుండా చూసుకోవడం మంచిది.

# రోజువారీ మంచి అలవాట్లతో మొటిమలు దూరం?



మగువలు అందమైన మెరిసే చర్మం కోసం ఎన్నెన్నో ప్రయత్నాలు చేస్తుంటారు. ఈ క్రమంలో మనలో కొందరికి ముఖంపై ఎంత వెతికినా ఒక్క మొటిమైనా కనిపించదు. ఇక నల్లమచ్చల జాడ ఎంత వెతికిన దొరకదు. మేకప్ మాయా జాలం లేకుండానే న్యాచురల్ బ్యూటీస్‌గా అందరిన్ని ఆకర్షిస్తుంటారు. ఇలాంటి వాళ్లను చూడగానే, అందం కోసం ఎన్నెన్ని సౌందర్య చికిత్సలు తీసుకుంటారో అని చాలామంది భ్రమపడుతుంటారు. కానీ, మ్నెటిమలు, మచ్చలు లేని ముఖం అనేది చికిత్సలు, చిట్కాలు వల్ల కాదని, వారు పాటించే రోజువారీ అలవాట్లలో ఉంటుందంటున్నారు నిపుణులు. మరి, అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం!

ఉదయం నిద్ర లేచిన వెంటనే, రాత్రి పడుకునే ముందు, ఈ రెండు సందరాల్లో ముఖం శుభ్రపరచుకునేవారు చాలా తక్కువ మంది ఉంటారు. ఈ నిర్లక్ష్యమే ముఖంపై మొటిమలు రావడానికి కారణమంటున్నారు సౌందర్య నిపుణులు. అందుకే ఈ రెండు సందరాలేతో పాటు చెమట పట్టినప్పుడు కూడా తప్పనిసరిగా ముఖం శుభ్రం చేసుకోవాలని చెబుతున్నారు. దీంతో ఫేస్‌పై దుమ్ము, జిడ్డుదనం తొలగిపోయి చర్మ రంధ్రాలు మూసుకుపోవాని, తద్వారా మొటిమలూ ఏర్పడవని వివరించారు. అంతేకాకుండా చర్మతత్వానికి సరిపడే ఫేస్‌వాష్‌ను ఎంచు కోవడమూ ముఖ్యమంటున్నారు. పబ్లిక్ టాయిలెట్ కంటే మొబైల్ స్క్రీన్ ఎక్కువ అపరిశుభ్రంగా ఉంటుందని పలు నివేదికల్లో వెల్లడైంది. మొబైల్ ఫోన్లో మాట్లాడేటప్పుడు, ఫోన్ తాకిన చేతులతోనే ముఖాన్ని తడుముకోవడం వల్ల ఈ క్రిములు ఫేస్ పైకి చేరి మొటిమలకు కారణమవుతాయని నిపుణులు చెబుతున్నారు. ఈ సమస్య దరిచేరకుండా, ఫోన్ స్క్రీన్‌ను ఎప్పటికప్పుడు శానిటైజర్‌తో శుభ్రం చేసుకోవడం తప్పనిసరంటున్నారు. కొందరికి చేతుల్ని పదే పదే ఫేస్‌కి తాకించే అలవాటు ఉంటుంది. దీంతో చేతులకు ఉన్న మురికి, క్రిములు ఫేస్?పైకి చేరి మొటిమలకు కారణమవుతాయంటున్నారు నిపుణులు. అందుకే ముఖం కడుక్కునేటప్పుడు తప్ప అసలు చేతుల్ని ముఖాన్ని తాకించకుండా ఉండాలని సూచిస్తున్నారు. అంతేకాకుండా రోజూ వాడే క్రమంలో మన చర్మం, జుట్టు కుదుళ్లలో ఉన్న జిడ్డు దిండు కవర్ల పైకి చేరుతుందని నిపుణులు చెబుతున్నారు. అది వాతావరణంలోని దుమ్మును ఆకర్షిస్తుందని, ఈ అపరిశుభ్రమైన దిండ్లనే వారాల తరబడి వాడడం, ఇతరులు వీటిని ఉపయోగించడం వల్ల ముఖంపై మొటిమలు వస్తాయని పేర్కొన్నారు. కాబట్టి, వారానికోసారైనా దిండ్ల కవర్లను మార్చుకోవడం, ఎవరి దిండు వారే వాడుకోవడం తెలిపారు. మొటిమల బాధ లేకుండా ఉండాలంటే రోజువారీ తీసుకునే ఆహారం విషయంలోనూ కచ్చితంగా వ్యవహరించాలని నిపుణులు సూచిస్తున్నారు. ఈ క్రమంలో కాయగూరలు, ఆలివ్ నూనె, తృణ ధాన్యాలు, తక్కువ మొత్తంలో మాంసం వంటివి తీసుకోవాలని పేర్కొన్నారు. వీటి ద్వారా చర్మానికి కావాల్సిన పోషకాలన్నీ అందుతాయని వివరించారు. అధిక బరువు కూడా మొటిమల సమస్యకు దారితీస్తుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ క్రమంలో వీరి శరీరంలో ఆండ్రోజెన్లు, ఇన్సులిన్ స్థాయిలు ఎక్కువగా ఉంటాయని, ఇవి మొటిమలు రావడానికి కారణమవుతుందని, కాబట్టి బరువును అదుపులో ఉంచుకోవడం వల్ల ఆరోగ్యమే కాదు, అందం కూడా పెరుగుతుందని సలహా ఇస్తున్నారు.

# కోటి ఆశలతో కొత్త ఏడాది



**అమరావతి, పతాకం న్యూస్:** కాల గమనంలో మరో సంవత్సరం కలిసిపోయింది. నూతన సంవత్సరం 2026లోకి అడుగుపెట్టాం. గత కాలపు అనుభవాలు పాఠాలుగా మార్చుకోవడానికి, గుణపాఠాలు నేర్చుకుని ముందుకు అడుగు వేయడానికి ఇది సరైన సమయం! 2025వ సంవత్సరం మన ముందుంచిన కఠోర వాస్తవాలు నూతన సంవత్సరానికి స్పష్టమైన హెచ్చరికగా నిలుస్తున్నాయి. అసమానతలు ప్రమాదకర స్థాయికి చేరడం, నిరుద్యోగం తీవ్రమవ్వడం, కార్పొరేట్ దురాశలతో ప్రజల జీవనాధారాలు కుదేలవడం, పాలకుల మతోన్మాద రాజకీయాలు కార్పొరేట్ల లాభాల ఆశలతో జత కలవడం ఇవన్నీ గత ఏడాది సాధారణ ప్రజల జీవితాన్ని నేరుగా ప్రభావితం చేసిన అంశాలు. దేశ సంపదలో నలభై శాతం కేవలం ఒక్క శాతం మంది వద్ద కేంద్రీక ృతమవ్వడం, మరోవైపు కోట్లాది మంది కూడు–గూడు–గుడ్డ–విద్య–వైద్యం వంటి మౌలిక అవసరాలు కూడా తీరని దుస్థితి నెలకొంది. ఈ సమస్యలను పరిష్కరించాల్సిన పాలకులు దానికి భిన్నంగా మతోన్మాద మంటలు రగిలించి, వాటిలో చలికాచుకున్నారు. విద్య, ఉపాధి రంగాలు అత్యంత దయనీయ స్థితికి చేరాయి. ఇప్పటివరకు అంతో, ఇంతో విశ్వాసం పొందిన న్యాయ వ్యవస్థ గత కాలపు ఖ్యాతి మసకబారుతుండటం ఆందోళనకర పరిణామం. నూతన విద్యావిధానం పేరుతో మూతబడిన బడులు మళ్లీ తెరుచుకోవాలని, చరిత్ర, విజ్ఞానశాస్త్రాలను మతతత్వపు వక్రీకరణలతో నింపివేయడం మానుకోవాలని, విద్యారంగం శాస్త్రీయ భావనలతో కొత్త పుంతలు తొక్కాలని, వేయి ఆలోచనలు వికసించి భావి తరాల ప్రగతికి బాటలు వేయాలని ప్రజలు కోరుకుంటున్నారు. ప్రజల జీవనోపాధికి గ్యారంటీ ఇచ్చే ఉద్యోగ, ఉపాధి రంగాలు కొత్త సంవత్సరంలోనైనా పూర్తిస్థాయిలో విరాజిల్లాలన్నది ప్రజల ఆకాంక్ష! గణాంకాల మాయాజాలం కాకుండా, తమ గౌరవాన్ని కాపాడే నిజమైన అభివ ృద్ధి జరగాలని ప్రజలు కోరుకుంటున్నారు. కానీ, సర్కారు గమనం దానికి భిన్నం! ఆర్థిక సంస్కరణలతో ఇప్పటికే అరకొరగా మారిన కార్మిక హక్కులను లేబర్‌కోడ్‌లతో పూర్తిగా దిగమింగడానికి ప్రభుత్వం సిద్ధమైంది. గ్రామీణ ప్రజానీకానికి ఆలంబనగా నిలిచిన మహాత్మా గాంధీ ఉపాధి హామీ చట్టాన్ని హుళక్కి చేసేందుకు జి.ఆర్.ఎ.ఎ.ఎం.జి పేరుతో శాసనం తెచ్చింది. ఈ దుష్క ృత్యాలకు నిరసనగా ఫిబ్రవరి నెలలో సమ్మెకు కేంద్ర కార్మిక సంఘాలు ఇప్పటికే పిలుపునిచ్చాయి. కొత్త సంవత్సరంలో సామాన్య ప్రజానీకపు సమరశంఖం ఇది! మన రాష్ట్రంలోనూ పరిస్థితులు ఆందోళనకరంగానే ఉన్నాయి. పరిశ్రమల ఏర్పాటుకానీ, ఉపాధి కల్పన కానీ ప్రజల ఆకాంక్షలకు తగ్గట్టుగాలేవు. దీంతో ప్రజల జీవన ప్రమాణాలు ఏమాత్రం పెరగడం లేదు. మరోవైపు పరిశ్రమల పేరు చెప్పి, కార్పొరేట్లకు భూ సంతర్పణ కొనసాగుతోంది. గిట్టుబాటు ధరలు లేక రైతాంగం ఆందోళన చెందుతోంది. ప్రభుత్వ వైద్య రంగాన్ని కార్పొరేట్లకు అప్పచెప్పడానికి పాలకులు పరుగులు తీస్తున్నారు. విశాఖ ఉక్కును ప్రైవేటీకరించే కుట్రలు ఆగలేదు. ప్రత్యేక హోదా మాటే పాలకులు మరచిపోయారు. రాజధాని అమరావతి నగర నిర్మాణం ఇంకా అస్తుబిస్తుగానే ఉంది. వెనుకబడిన ప్రాంతాలకు నిధులు, పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల పునరావాసం వంటివి జవాబులేని ప్రశ్నలుగానే మిగిలాయి. ఈ వైఫల్యాలను ప్రశ్నించి, ప్రజలకు న్యాయం కోసం గళమిప్పే శక్తుల గొంతు నొక్కడానికి ప్రభుత్వం బరితెగించడం, పి.డి యాక్టును బనాయించడం ఏడాది చివర్లో చోటుచేసుకున్న దుష్పరిణామాలు. నూతన సంవత్సరలోనైనా రాష్ట్ర ప్రభుత్వ ఈ ధోరణి మారాలిజ

దళితులు, ఆదివాసులు, మైనార్టీలు, మహిళలు ఎదుర్కొంటున్న దాడులకు ముగింపు పలికి, సమానత్వం నిజంగా అమలుకావాలన్నది ప్రజల ఆకాంక్ష. జల్, జంగల్, జమీన్‌పై కార్పొరేట్ ఆక్రమణలు ఆగాలి. అటవీ భూముల రక్షణ, గిరిజనుల హక్కుల పరిరక్షణ జరగాలి. పట్టణాల్లో కాలుష్యం, కొండల విధ్వంసం, ప్రక తి వనరుల దోపిడీ వంటివి కేవలం పర్యావరణ సమస్యలు కావు. ఇవి జీవన, సామాజిక న్యాయ సమస్యలు. సామాన్యులను పట్టం కట్టే పర్యావరణ న్యాయంవైపు దేశం మళ్లాల్సిఉంది. 'సర్'తో ప్రశ్నార్థకంగా మారిన దేశ ఎన్నికల ప్రక్రియ నూతన ఏడాదిలోనైనా నిజమైన, నిష్పక్షపాతపు ప్రజాస్వామ్యంగా పరిఢవిల్లుతుందని ఆశిద్దాం! కొత్త సంవత్సరం ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే దిశగా ఆశావహ మలుపు కావాలని కోరుకుందాం!

# గాజాలో 37 ఎన్‌జిఒలపై ఇజ్రాయిల్ వేటు



**గాజా:** గాజాపై ఇజ్రాయిల్ దాష్టీకాలు కొనసాగుతున్నాయి. జనవరి నుండి గాజాలోని 37 ఎన్‌జిఒలపై వేటు వేసేందుకు ఇజ్రాయిల్ సిద్ధమైంది. ఎన్‌జిఒలకి చెందిన సిబ్బంది, ఉద్యోగులు తీవ్రవాద కార్యకలాపాలతో సంబంధం కలిగి ఉన్నారని ఆరోపించింది. మెడిసిన్స్ సాన్స్ ఫ్రాంటియర్స్ (ఎంఎస్‌ఎఫ్) సహా గాజా మరియు ఆక్రమిత వెస్ట్‌బ్యాంక్‌లో పనిచేస్తున్న 37 ఎన్‌జిఒల లైసెన్సులను రద్దు చేయనున్నట్లు ఇజ్రాయిల్ డయాస్పోరా వ్యవహారాల మంత్రిత్వశాఖకి చెందిన ఒక అధికారి తెలిపారు. తమ ఉద్యోగుల గురించి పూర్తి మరియు ధృవీకరించదగిన సమాచారాన్ని ఇజ్రాయిల్ అధికారులకు అందించడంలో ఆ సంస్థలు విఫలమయ్యాయని పేర్కొంది. ఎంఎస్‌ఎఫ్ ఇస్లామిక్ జిహాద్ మరియు హమాస్ వంటి పాలస్తీనా ఇస్లామిస్ట్ గ్రూపులకి చెందిన వ్యక్తులతో ఎంఎస్‌ఎఫ్ సంబంధం కలిగి ఉందని ఆరోపించింది. ఈ ఏడాది మార్చిలో ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహూ ప్రభుత్వం కొత్త లైసెన్సింగ్ నిబంధనలను ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. ఆ నిబంధనల ప్రకారం.. ఆక్రమిత పాలస్తీనా భూభాగంలో పనిచేస్తున్న అంతర్జాతీయ ఎన్‌జిఒలు సభ్యులందరి పేర్లను బహిర్గతం చేయాల్సి వుంది. ఇజ్రాయిల్ ఉనికిని సంస్థలు నిరాకరించినా, ఇజ్రాయిల్‌కు వ్యతిరేకంగా ప్రచారాలను ప్రోత్సహించినా, బహిష్కరణకు పిలుపునిచ్చినా లేదా విదేశీ లేదా అంతర్జాతీయ కోర్టుల్లో ఇజ్రాయిల్ భద్రతా దళాలపై విచారణకు మద్దతు ఇచ్చినా లైసెన్సులు తిరస్కరించబడవచ్చు లేదా రద్దు చేయబడవచ్చు. 2026 జనవరి 1 నుండి లైసెన్సులు రద్దు చేయబడతాయని, మార్చి 1లోగా కార్యకలాపాలను నిలిపివేయాలని ఎన్‌జిఒలను ఆదేశించినట్లు డయాస్పొరా వ్యవహారాల శాఖ తెలిపింది. ఇజ్రాయిల్ ప్రభుత్వ నిర్ణయానికి సంబంధించి ఎటువంటి నోటిఫికేషన్ రాలేదని ఎంఎస్‌ఎఫ్ తెలిపింది. ఎన్‌జిఒల ఉపసంహరణతో పాలస్తీనియన్లు వినాశకరమైన పరిణామాలు ఎదుర్కోవాల్సి వుంటుందని హెచ్చరించింది. డిసెంబర్ 30 వరకు ఎటువంటి అధికారిక నోటీసు అందలేదని తెలిపింది.




# టీ20 వరల్డ్ కప్ ఆస్ట్రేలియా జట్టు ప్రకటన



ఈ ఏడాది ఫిబ్రవరి 7 నుంచి మార్చి 8 వరకు జరగనుంది. ఈ టోర్నీని భారత్, శ్రీలంక దేశాలు సంయుక్తంగా నిర్వహించనున్నాయి. ఈ క్రమంలో ఆయా దేశాలు టీ20 వరల్డ్ కప్ ఆడే తమ జట్టును ప్రకటిస్తున్నాయి. ఇటీవలే బీసీసీఐ భారత జట్టును ప్రకటించింది. తాజాగా క్రికెట్ ఆస్ట్రేలియా బోర్డు కూడా తమ జట్టును ప్రకటించింది. మిచెల్ మార్ష్ సారథ్యంలో.. 15 మంది సభ్యులతో కూడిన తమ బ ృందాన్ని ఆస్ట్రేలియా క్రికెట్ ప్రకటించింది. సోషల్ మీడియా వేదికగా ఈ విషయాన్ని వెల్లడించింది. ప్రస్తుతం ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్ మధ్య యాషెస్ సిరీస్ జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో వెన్నెముక గాయం నుంచి కోలుకుంటున్న కమిన్స్, అడిలైడ్‌లో జరిగిన మూడో టెస్ట్‌లో మాత్రమే ఆడాడు. అతడికి జనవరి చివరి వారంలో స్కాన్ నిర్వహించనున్నారు. దాని ఫలితం ఆధారంగా ప్రపంచ కప్ ఆడే తుది జట్టులో అతడు భాగమవుతాడో.. లేదా తెలుస్తుంది. ఇదే సమయంలో సెలక్టర్ల ఛైర్మన్ జార్జ్ బెయిలీ పలు కీలక విషయాలను వెల్లడించాడు. గాయాల నుంచి కమిన్స్, హేజిల్‌వుడ్, డేవిడ్‌లు కోలుకుంటున్నారని తెలిపాడు. ఈ ముగ్గురూ టోర్నమెంట్ సమయానికి ఫిట్‌గా ఉంటారని అతడు విశ్వాసం వ్యక్తంచేశారు. ఇటీవల జరిగిన బిగ్‌బాష్ లీగ్ మ్యాచ్‌లో డేవిడ్ గ్రేడ్ టూ హామ్‌స్ట్రింగ్ గాయానికి గురైన సంగతి తెలిసిందే. అలాగే హేజిల్‌వుడ్ హామ్‌స్ట్రింగ్ గాయం తర్వాత చీలమండల నొప్పితో యాషెస్ సిరీస్ 2025–26కు దూరమయ్యాడు.

**టీ20 వరల్డ్ కప్–2026 ఆస్ట్రేలియా జట్టు:** మిచెల్ మార్ష్ (కెప్టెన్), జేవియర్ బార్ట్‌లెట్, కూపర్ కానెల్లీ, పాట్ కమ్మిన్స్, టిమ్ డేవిడ్, కామెరూన్ గ్రీన్, నాథన్ ఎల్లిస్, జోష్ హేజిల్‌వుడ్, ట్రావిస్ హెడ్, జోష్ ఇంగ్లిస్, మ్యాథ్యూ కుహ్నెమన్, గ్లెన్ మ్యాక్స్‌వెల్, మ్యాథ్యూ షార్ట్, మార్కస్ స్టోయినిస్, ఆడమ్ జంపా.

# 2026 పూర్తిగా క్రికెట్ పండుగ



క్రికెట్, ఫుట్‌బాల్, బ్యాడ్మింటన్, హాకీ, చదరంగం.. ఇలా 2026లో ఆటలే ఆటలు.. ప్రపంచ టోర్నీల సందడే సందడి! క్రికెట్‌లో భారత పురుషుల యువ, సీనియర్ జట్లు ప్రపంచకప్‌లో సమరానికి సన్నద్ధమవుతున్నాయి. భారత్ వేదికగా టీ20 ప్రపంచక్‌పతో ఈ క్రీడా సీజన్‌కు ఘనమైన ఆరంభం లభించనుంది. బ్యాడ్మింటన్‌లో జోరు కొనసాగించేందుకు ప్రపంచ చాంపియన్‌షిప.. లిఫ్టర్లు, షూటర్లు సత్తా చాటేందుకు ఆసియా చాంపియన్‌షిప, టీటీ క్రీడాకారులకు డబ్ల్యూటీటీ స్టార్ కంటెండర్.. ఇలా ఎన్నో ఈవెంట్ల ఆతిథ్యానికి భారత్ ముస్తాబవుతోంది. ఇవే కాదు.. ఇంకా ఎన్నో క్రీడలు, మరెన్నో పోటీలు..వ్యక్తిగత ప్రతిభ చాటే ఈవెంట్లు, జట్టుగా కలిసి తలపడే టోర్నీలు.. ఇలా భారత్‌తో పాటు విశ్వవ్యాప్తంగా వివిధ దేశాల్లో క్రీడా సంబరాన్ని అందించేందుకు కొత్త ఏడాది ముస్తాబైంది. ఇక, ఆటగాళ్లు బరిలోకి దిగి విజయాలు అందుకోవడమే ఆలస్యం. మరింకేం.. ఫుల్‌జోష్‌తో ఉన్న ఈ ఏడాది క్రీడా క్యాలెండర్‌పై ఓ లుక్కేద్దాం.

టాటా స్టీల్ చెస్ (జనవరి 16–ఫిబ్రవరి 1: నెదర్లాండ్స్)బీ ఫిడే క్యాండిడేట్స్ టోర్నీ (మార్చి 28 – ఏప్రిల్ 15: సైప్రస్)బీ చెస్ ఒలింపియాడ్ (సెప్టెంబరు 4–17: ఉజ్బెకిస్థాన్)బీ ప్రపంచ చెస్ చాంపియన్‌షిప్ (గుకేష క్యాండిడేట్స్ విజేత: షెడ్యూల్ ఖరారవ్వాలి) వరల్డ్ ర్యాపిడ్, బ్లిట్జ్ చాంపియన్‌షిప్ (షెడ్యూల్ ఖరారవ్వాలి).

కొత్త ఏడాది పూర్తిగా క్రికెట్ పండుగ అని చెప్పుకోవచ్చు. ఈ బ్యాటు, బంతి క్రీడలో భాగంగా మూడు ప్రపంచక్‌పలు అభిమానులను కనువిందు చేయనున్నాయి. జింబాబ్వే, నమీబియా సంయుక్తంగా ఆతిథ్యమిస్తున్న అండర్–19 50 ఓవర్ల ప్రపంచక్‌పతో పాటు పురుషుల, మహిళల టీ20 ప్రపంచక్‌పలు ఈ ఏడాదిలోనే జరగనున్నాయి. ఈ మెగా టోర్నీలతో పాటు ఇతర జట్లతో టీమిండియా తలపడే వన్డే, టీ20, టెస్టు సిరీసలు.. ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్), మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్) ఎలాగూ ఉంటాయి.


మహిళల ప్రీమియర్ లీగ్ (జనవరి 9 – ఫిబ్రవరి 5)బీ అండర్–19 వన్డే ప్రపంచకప్ (జనవరి 15 – ఫిబ్రవరి 6: జింబాబ్వే, నమీబియా)బీ పురుషుల టీ20 ప్రపంచకప్ (ఫిబ్రవరి 7–

మార్చి 8: భారత్, శ్రీలంక)బీ ఇండియన్ ప్రీమియర్ లీగ్ (మార్చి 26– మే 31)

మహిళల టీ20 ప్రపంచకప్ (జూన్ 12– జులై 5: ఇంగ్లండ్).




# స్పీడ్ పెంచుతున్న మీనాక్షి చౌదరి



హీరోయిన్ గా ఎంట్రీతోనే హిట్ కొట్టకపోతే ఆ హీరోయిన్ కెరియర్ పుంజుకోవడానికి కొంత సమయం పడుతుంది. అప్పటివరకూ నిదానంగా సినిమాలు చేస్తూ .. సరైన ఛాన్స్ కోసం వెయిట్ చేయవలసిందే. ఈ లోగా వరుస హిట్లతో దూసుకుపోతున్న హీరోయిన్స్ ధాటిని తట్టుకుని నిలబడాల్సిందే. మీనాక్షి చౌదరి ఆ పని చేయడం వల్లనే ఒక్కో మెట్టూ ఎక్కుతూ స్టార్ డమ్ ను సొంతం చేసుకుంది. 2026 సంక్రాంతి బరిలో 'అనగనగా ఒక రాజు' సినిమాతో దిగుతోంది. నవీన్ పోలిశెట్టి జోడీగా ఆమె నటించిన ఈ సినిమాతో దర్శకుడిగా 'మారి' పరిచయమవుతున్నాడు.

2024 - 2025 ఈ రెండేళ్లు మీనాక్షి చౌదరికి చాలానే హెల్ప్ చేశాయని చెప్పాలి. 2024లో ఆమె ఇక్కడ మహేశ్ బాబు తోను .. కోలీవుడ్ లో విజయ్ తోను సినిమాలు చేసింది. అలాగే దుల్కర్ తో 'లక్కీ భాస్కర్' చేసింది. ఇలా ఒకే ఏడాదిలో ముగ్గురు స్టార్ హీరోలతో చేసిన సినిమాలను తన ఖాతాలో వేసుకుంది. మహేశ్ బాబుతో చేసిన 'గుంటూరు కారం' సినిమా 2024 సంక్రాంతి బరిలో నిలిచి భారీ వసూళ్లను సాధించింది. అలాగే ఈ ఏడాది సంక్రాంతికి ఆమె 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాతో సంచలన విజయాన్ని అందుకుంది.

'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాతో గ్లామర్ పరంగా .. నటన పరంగా కూడా మీనాక్షి మరిన్ని మార్కులు కొట్టేసింది. సంక్రాంతి బ్యూటీగా యూత్ కి మరింత చేరువైంది. అలాంటి మీనాక్షి చౌదరి మళ్లీ ఇప్పుడు 'అనగనగా ఒక రాజు' సినిమాతో 2026 జనవరిలో ఆడియన్స్ ను పలకరించనుంది. గట్టిపోటీ మధ్య ఈ సినిమా విడుదలవుతోంది. సంక్రాంతి సెంటిమెంట్ ఈసారి కూడా ఆమెకి కలిసిరావడం ఖాయమనేది ఫ్యాన్స్ మాట. ఇక చైతూ జోడీగా ఆమె చేస్తున్న 'వ ృషకర్మ' లైన్లో ఉన్న సంగతి తెలిసిందే.


## జనవరి 9న ప్రపంచవ్యాప్తంగా

# 'ది రాజా సాబ్'



రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా, క్రియేటివ్ డైరెక్టర్ మారుతి దర్శకత్వంలో రూపుదిద్దుకున్న ప్రతిషా'త్మక చిత్రం 'ది రాజా సాబ్'. సంక్రాంతి కానుకగా ఈ నెల 9న ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా భారీ ఎత్తున విడుదల చేసేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. విడుదలకు మరో ఎనిమిది రోజుల సమయం మాత్రమే ఉండటంతో చిత్ర బృందం ప్రచార కార్యక్రమాలను వేగవంతం చేసింది. ఇందులో భాగంగా నూతన సంవత్సరం సందర్భంగా ప్రభాస్ అభిమానులకు చిత్ర యూనిట్ ఓ మ్యూజికల్ సర్ ప్రైజ్ ఇచ్చింది. ప్రోమోతో ఆకట్టుకున్న 'రాజే యువరాజే' పాట ఫుల్ లిరికల్ వీడియోను న్యూ ఇయర్ గిఫ్ట్‌గా మేకర్స్ తాజాగా విడుదల చేశారు. "రాజే యువరాజే.. కొలిచేటి తొలి ప్రేమికుడే.. నడిపించేది అతడే" అంటూ సాగే ఈ మెలోడీ సాంగ్ వినసొంపుగా ఉంది. తమన్ స్వరపరిచిన ఈ ట్యూన్ చాలా ఫ్రెష్‌గా ఉందంటూ సోషల్ మీడియాలో కామెంట్స్ వినిపిస్తున్నాయి. ఈ సినిమాలో నిధి అగర్వాల్, మాళవిక మోహనన్, రిద్ధి కుమార్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఇండియాలోనే బిగ్గెస్ట్ హారర్ ఫాంటసీ ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రాన్ని తెరకెక్కించినట్లు మేకర్స్ ఇప్పటికే ప్రకటించారు. ఇది డార్లింగ్ కెరీర్‌లోనే ఇది తొలి హారర్ జోనర్ చిత్రం కావడం విశేషం. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ అత్యంత భారీ బడ్జెట్‌తో నిర్మించిన ఈ చిత్రంలో సంజయ్ దత్, బ్రహ్మానందం, సముద్రఖని వంటి భారీ తారాగణం నటించింది. ఎవర్ గ్రీన్ మూవీగా నిలిచిపోయేలా దర్శకుడు మారుతి ఈ చిత్రాన్ని తీర్చిదిద్దారని, సంక్రాంతికి బాక్సాఫీస్ వద్ద రికార్డులు స ృష్టించడం ఖాయమని చిత్ర బృందం ధీమా వ్యక్తం చేస్తోంది.

# 'ధురంధర్' చిత్రానికి రూ. 90 కోట్ల నష్టం



బాలీవుడ్ స్టార్ రణ్‌వీర్ సింగ్ కథానాయకుడిగా నటించిన స్పై యాక్షన్ థ్రిల్లర్ 'ధురంధర్' బాక్సాఫీస్ వద్ద భారీ విజయం సాధించినప్పటికీ, ఆర్థికంగా గట్టి దెబ్బ తగిలింది. గల్ఫ్ దేశాల్లో ఈ చిత్రంపై నిషేధం విధించడంతో సుమారు రూ. 90 కోట్ల మేర నష్టం వాటిల్లినట్లు చిత్ర ఓవర్సీస్ డిస్ట్రిబ్యూటర్ ప్రణబ్ కపాడియా వెల్లడించారు. ఆదిత్య ధర్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాలో పాకిస్థాన్ వ్యతిరేక సందేశాలు ఉన్నాయన్న కారణంతో పలు దేశాలు దీని విడుదలకు అనుమతి నిరాకరించాయి. బహ్రెయిన్, కువైట్, ఒమన్, ఖతార్, సౌదీ అరేబియా, యూఏఈతో పాటు పాకిస్థాన్‌లో కూడా ఈ సినిమా విడుదల కాలేదు. దీనివల్ల భారీగా బాక్సాఫీస్ ఆదాయం కోల్పోవాల్సి వచ్చిందని డిస్ట్రిబ్యూటర్ తెలిపారు. ప్రణబ్ కపాడియా మాట్లాడుతూ.. "మేము కనీసం 10 మిలియన్ డాలర్ల (సుమారు రూ. 90 కోట్లు) బాక్సాఫీస్ నష్టాన్ని చవిచూశామని భావిస్తున్నాను. ఎందుకంటే యాక్షన్ చిత్రాలు మిడిల్ ఈస్ట్‌లో బాగా ఆడతాయి. అయితే, ప్రతి దేశం యొక్క నిబంధనలను, వారి అభిప్రాయాలను మనం గౌరవించాలి" అని వివరించారు. ఇదే తరహాలో గతంలో 'ఫైటర్' వంటి చిత్రాలు కూడా అక్కడ విడుదల కాలేదని ఆయన గుర్తుచేశారు.

ఈ నష్టాలు ఉన్నప్పటికీ, డిసెంబర్ 5న విడుదలైన 'ధురంధర్' ప్రపంచవ్యాప్తంగా రూ. 1,100 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లు సాధించి రికార్డులు స ృష్టించింది. 2025లో అత్యధిక ఓవర్సీస్ వసూళ్లు సాధించిన భారతీయ చిత్రంగా నిలిచింది. ఈ విజయంతో చిత్రబ ృందం 'ధురంధర్ 2' సీక్వెల్‌ను కూడా ప్రకటించింది. ఈ సీక్వెల్ 2026 మార్చి 19న విడుదల కానుంది.




Edited, Printed, Published & Owned by **LEKKALA SREENU** and Published from D.NO: 4-14/5-201, Revenue Ward NO. 57, Aganampudi, Near Toll Gate, Duvvada, Talarivanipalem,VISAKHAPATNAM, AP-530049 and Printed at **Guddapuvalasa Ramani**, D.No. 18-135/1/1, Opp. Apollo Hospital, Pedagadhili, VISAKHAPATNAM, A.P.-530040. E-mail: Pathakamnews.ap@gmail.com, **Mobile No: 7097975757, Reg No. APTEL/25/A2082**